


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 30 అక్టోబర్ 2025

పేజీలు - 08




● 4378.23 హెక్టార్లల్లో పంట నష్టం

2 పేజీలో

# అన్నదాతపై మొంథా దెబ్బ!

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

మొంథా తుఫాన్ బలహీనపడటంతో జిల్లా రైతాంగం ఊపిరిపీల్చుకుంటున్నారు. తీరం దాటి వాయుగుండంగా బలహీనపడటంతో జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. అయితే ఓమోస్తారు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగానే ఉంది. వారం రోజులుగా ఎడతెరిపి లేని వర్షం కారణంగా జిల్లా సాగునీటి వనరులు వరద నీటితో కళకళలాడు తున్నాయి. ప్రాజెక్టులు పరవళ్ళు తొక్కుతుండగా.. చెరువులు కొత్త జలకళను సంతరించుకున్నాయి. కానీ, మొంథా ఎఫెక్ట్‌తో జిల్లా రైతాంగం మాత్రం తీవ్రంగా నష్టపోయారు. వరి, మొక్కజొన్న, మినుము, ఉల్లి, నువ్వులు వంటి పంటలు నేలపాలయ్యాయి. 4378.23 హెక్టార్లల్లో పంట నష్టం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ ప్రకటించింది.

- తుఫాన్ బలహీనపడటంతో ఊపిరిపీల్చుకుంటున్న రైతాంగం
- ఇప్పటికే వరి, మొక్కజొన్న, ఉల్లి, మినుము, నవ్వుల పంటలకు భారీ నష్టం
- సాగునీటి వనరుల్లో నీరు పుష్కలం
- మంగళవారం ఒక్కరోజే 1824.2 మి.మీటర్లు
- 4378.23 హెక్టార్లల్లో పంట నష్టం



## కళకళలాడుతున్న.. ప్రాజెక్టులు



వరద నీటి కారణంగా జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు నీటితో నిండుకుండల్ల దర్శనమిస్తున్నాయి. ఇప్పటికే గండికోట, మైలవరం, చిత్రావతి ప్రాజెక్టుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

## యువతకు స్ఫూర్తిదాయకం.. స్టార్టప్ కడప

నీతీ ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ, వైఎస్ఆర్ కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్దార్థ్ జైన్

జిల్లా కలెక్టర్ తో కలిసి పి-4 స్టార్టప్ కడప హబ్ సెంటర్ నిర్మాణ పనుల పరిశీలన



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ఉద్యోగం అందుకునే స్థాయి నుండి ఉద్యోగాలు అందించే స్థాయికి యువత ఎదగాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం యువతకు స్ఫూర్తిదాయకం అని.. నీతీ ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ, వైఎస్ఆర్ కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్దార్థ్ జైన్ ప్రశంసించారు.బుధవారం కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో నిర్మాణంలో ఉన్న పి-4 "స్టార్టప్ కడప హబ్" సెంటర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ..మిగతా 2పేజీలో

## నష్టపోయిన.. రైతులను ఆదుకోవాలి

ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి




**పొద్దుటూరు,మేజర్‌న్యూస్:** మెంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కలెక్టర్, వ్యవసాయ అధికారులకు లేఖ రాస్తానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని ఆయన ..మిగతా 2పేజీలో

## భారీ వర్షానికి కూలిన శ్రీ బ్రహ్మంగారి ఇల్లు

పరిశీలించిన కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



2లో




# అన్నదాతపై మొంథా.. దెబ్బ

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్:** వారం రోజులుగా జిల్లాను జడివాన వణికిస్తూనే ఉంది. మొంథా తుఫాన్ ప్రభావం జిల్లాపై స్పష్టంగా ఉంటుందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ మొదట జిల్లాను రెడ్‌జోన్‌లో చేర్చింది. అయితే వాయుగుండం దిశ మార్చుకోవడంతో జిల్లాకు భారీ తుఫాన్ ప్రభావం తప్పింది. అయితే మొంథా ప్రభావంతో సోమవారం నుంచి జిల్లాలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మంగళవారం ఒక్కరోజే 1824.2 మి.మీటర్ల వర్షం జిల్లాలో కురిసింది. అత్యధికంగా బి.కోడూరులో 137.0 మి.మీటర్లు నమోదైంది. జిల్లా యంత్రాంగం కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు అప్రమత్తమై క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. ఫలితంగా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం సంభవించలేదు. అయితే పంటలు భారీగా దెబ్బతిన్నాయి. పొట్టదశలో ఉన్న వరి నేలపాలయింది. చేతికొచ్చిన మొక్కజొన్న తడిసి మొలకలు వచ్చాయి. కొత్త దశలో ఉన్న ఉల్లి పొలంలోనే కుళ్లిపోయింది. మినుము, నువ్వులు వంటి పంటల్లో పెద్ద ఎత్తున నీరు చేరింది. ఫలితంగా జిల్లాలో వేల హెక్టార్లలో పంట దెబ్బతిందని రైతులు వాపోతున్నారు. తూఫాను ప్రభావంతో గత నాలుగు రోజులుగా అంటే ఈనెల 26 నుండి 29వ తేది వరకు కురిసిన వర్షాలకు జిల్లాలో 4378.23 హెక్టార్లల్లో పంట నష్టం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు పంట నష్టాలపై అంచనా వేసి ప్రాథమిక నివేదికలు పంపటం జరిగిందని ఆశాఖ జేడీ చంద్రనాయక్ స్పష్టం చేశారు. ఈ నివేదికలను వ్యవసాయ కమీషనర్‌కు పంపించడం జరిగింది. అధికారుల నివేదిక ప్రకారం .. వరి 1071 హెక్టార్లు, కంది 68 హెక్టార్లు, మినుము 2559.24 హెక్టార్లు, పెసర 119.5 హెక్టార్లు, మొక్కజొన్న 145 హెక్టార్లు, జొన్న 4 హెక్టార్లు, వేరుశనగ 71.64 హెక్టార్లు, పత్తి 284.5 హెక్టార్లు, నువ్వులు 55.35 హెక్టార్లలలో పంట నష్టం జరగగా, జిల్లా వ్యాప్తంగా 4378.23 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది.

**కళకళలాడుతున్న సాగునీటి ప్రాజెక్టులు..**

కాగా, వరద నీటి కారణంగా జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు నీటితో నిండుకుండల్ల దర్శనమిస్తున్నాయి. ఇప్పటికే గండికోట, మైలవరం, చిత్రావతి ప్రాజెక్టుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రధానంగా గండికోట పూర్తి సామర్థ్యం 26.850 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 26.508 టీఎంసీల నీరు నిల్వ ఉన్నాయి. 3950 క్యూసెక్కుల నీటిని దిగువకువదులుతున్నారు. మైలవరం పూర్తి సామర్థ్యం 6.500 కాగా, ప్రస్తుతం 6.139 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 4110 క్యూసెక్కులుగా ఉండగా, 4559 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. వామికొండ పూర్తి సామర్థ్యం 1.658 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 1.353 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 25 క్యూసెక్కులుగా ఉండగా, 25 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. సర్వరాయసాగర్ పూర్తి సామర్థ్యం 3.069 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 0.994 క్యూసెక్కుల నీరు నిల్వ ఉంది. చిత్రావతి పూర్తి సామర్థ్యం 10.229 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 9.277 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 3000 క్యూసెక్కులు కాగా, అవుట్ ఫ్లో 2000 క్యూసెక్కులుగా ఉంది. పైడిపాలెం పూర్తి సామర్థ్యం 6.000 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 5.121 టీఎంసీల నీరు నిల్వ ఉంది. లోయర్ సగిలేరు పూర్తి సామర్థ్యం 0.169 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 0.100 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో.. అవుట్ ఫ్లో 250 క్యూసెక్కులుగా ఉంది. ఇక, బుగ్గవంక పూర్తి నీటి సామర్థ్యం 0.506 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 0.3892 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 400 క్యూసెక్కులు కాగా, 390 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇక తెలుగంగ ప్రాజెక్టు పరిధిలోని ఎస్ఆర్-1 సబ్సిడీ రిజర్వాయర్-1 ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 2.134 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 1.746 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎస్ఆర్-2 సబ్సిడీ రిజర్వాయర్-2 ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 2.447 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 1.922 టీఎంసీల నీరు నిల్వ ఉంది. బ్రహ్మం సాగర్ రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 17.735 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 15.745 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇలా జిల్లా సాగునీటి ప్రాజెక్టులన్ని నీటితో పరవళ్ళు తొక్కుతున్నాయి.

**చెరువుల్లోకి చేరుతున్న వరదనీరు..**

జిల్లాలోని ప్రధాన నీటివనరులైన చెరువుల్లోకి వరద నీరు భారీగా చేరుతోంది. పలు చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 82 చెరువులు పూర్తిగా నిండి అలుగు పారుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా చిన్నా, పెద్దా, మధ్యతరగతి చెరువులు 400 వరకు ఉన్నట్లు అధికారిక గణాంకాలను బట్టి తెలుస్తోంది. నీటిపారుదల శాఖ నివేదికల ప్రకారం 82 చెరువులు పూర్తి నీటి సామర్థ్యంతో తొణికిసలాడుతుండగా మరో 68 చెరువులు 75 శాతం నీటితో ఉన్నాయి. 60 చెరువుల్లోకి 50 శాతం నీరు చేరింది. 86 చెరువుల్లో 25 శాతం నీరు నిల్వ ఉంది. ప్రస్తుత వర్షాల కారణంగా మరో రెండు రోజులు కాల్వలు, వంకలు వరదనీటితో పారే అవకాశం ఉండటంతో 75 శాతం నీటితో ఉన్న చెరువులు పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**జిల్లా వ్యాప్తంగా 1824.2 మి.మీటర్ల వర్షం..**

జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఉదయం నుంచి 1824.2 మి.మీటర్ల వర్షం కురిసింది. ఇందులో బి.కోడూరులో అత్యధికంగా 137.0 మి.మీటర్ల వర్షం పడింది. అదేవిధంగా కొండాపురంలో 15.6, మైలవరం 29.6, పెద్దముడియం 56.4, రాజుపాలెం 55.0, దువ్వూరు 66.6, మైదుకూరు 70.0, బ్రహ్మంగారిమట్టం 89.6, శ్రీ అవధూత కాశినాయన 128.6, కలసపాడు 111.6, పోరుమామిళ్ల 127.0, బి.కోడూరు 137.0, బద్వేల్ 81.6, గోపవరం 111.2, ఖాజీపేట 60.2, చాపాడు 54.8, ప్రొద్దుటూరు 37.0, జమ్మలమడుగు 31.8, ముద్దనూరు 20.8, సింహాద్రిపురం 15.8, లింగాల 12.2, పులివెందుల 14.2, వేముల 11.6, తొండూరు 15.2, వీరపునాయునిపల్లె 20.8, యర్రగుంట్ల 34.2 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. అదేవిధంగా కమలాపురం 34.4, వల్లూరు 36.4, చెన్నూరు 47.0, అట్లూరు 71.6, ఒంటిమిట్ట 40.6, సిద్ధవటం 51.6, కడప 42.8, చింతకొమ్మదిన్నె 33.8, పెండ్లిమర్రి 27.8, వేంపల్లి 16.0, చక్రాయపేట 13.8 మి.మీటర్లు కలిపి జిల్లా మొత్తం 1824.2 మి.మీటర్ల వర్షం కురిసింది. దీంతో జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.

## యువతకు స్ఫూర్తిదాయకం స్టార్టప్ కడప

(మొదటి పేజీ తరువాయి)

డా. శ్రీధర్ చెరుకూరి తోకలిసి కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్ధార్థ్ జైన్ పరిశీలించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ.. ఆశించే స్థాయి నుండి శాశించే స్థాయికి ఎదగాలంటే ప్రతిఇంటి నుండి ఒక స్టార్ట్ అప్ ఎదగాలనే ఆయన ఆలోచన ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. ఇలాంటి స్టార్ట్ అప్ కడప కార్యక్రమాన్ని ఆకాంక్ష జిల్లా కడపలో ప్రప్రథమంగా ఏర్పాటు కావడం అభినందనీయం అన్నారు. అధునాతన సదుపాయాలతో అన్ని రకాల మౌలిక వసతులతో రూపుదిద్దుకోనున్న కడప స్టార్ట్ అప్ కేంద్రం.. యువ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫ్రీలాన్సర్లు, చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల అభివృద్ధికి పునాది వేస్తూ, కడపను వ్యాపార అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక పాత్ర పోషించనుందన్నారు

**రూ.10 కోట్లు అంచనాతో అత్యాధునిక వసతులు..**

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అత్యాధునిక వసతులతో రూ.10 కోట్లు అంచనా వ్యయంతో స్టార్ట్ అప్ కడప సెంటర్ నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. దేశ, విదేశాల్లో స్థిరపడిన కడప జిల్లా వాసుల సహకారంతో, వారిని అనుసంధానం చేసుకుని స్టార్ట్ అప్ కడప హబ్ ను ముందుకు తీసుకెళ్తామన్నారు. 25,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ3 అంతస్తులతో, పిఈబి టెక్నాలజీ ఆధారంగా ఈ భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు గాను స్థానిక షిర్డీసాయి ఎక్ట్రికల్స్ రూ.4 కోట్లు విరాళం అందించనుందన్నారు. "స్టార్టప్ కడప" కేవలం ఒక భవనం మాత్రమే కాదని.. ఇది యువత కలలకు రూపురేఖలు ఇచ్చే వేదిక అన్నారు. ఆవిష్కరణ, ఆధునికత, అభివృద్ధికి ది క్సూచిగా ఇది నిలవనుందన్నారు. కడపను పారిశ్రామిక, సాంకేతిక దిశలో ముందుకు నడిపించేందుకు ఇది ఒక మంచి విజ్ఞాన, ఉద్యోగ, ఉపాధి వనరుగా ఉపయోగపడనుందన్నారు. కడప జిల్లా ప్రజల ఆర్థిక స్థితిగతుల ను మెరుగు పరిచే దిశగా "స్టార్ట్ అప్ కడప" పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన.. నిర్మాణ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను బిల్డింగ్ నమూనా మ్యాపు ద్వారా క్షుణ్ణంగా ప్రాబరీ అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజరత్నం, ఆకాంక్షిత జిల్లా నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మెంథా తుపాను కారణంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ రైతులకు నష్టం వాటిల్లిందని, పొలాలలో సత్తువ ఎత్తి విత్తనం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ఈ మెంథా తుపాను రావటం బాధాకరమన్నారు. చాలా ప్రాంతాల్లో ప్రత్తి, కంది, మినుము, వరి పంటలు నీట మునిగాయని, మరో 10 ౹ 15 రోజుల పాటు రైతులు పొలాల్లోకి దిగే అవకాశమే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులను ఆర్థికంగా ఆదుకొని వారి రెండో పంట వేసేందుకు సహకరించాలని కోరారు. తుఫాను నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని వివరించారు. చౌడూరు లో విద్యుత్ ఘాతానికి మహిళ మృతి చెందడం కలచివేసిందన్నారు. వర్షానికి దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ కూడా ప్రభుత్వం త్వరితగతిన చేపట్టాలన్నారు. రైతులకు సహాయం చేయాలని కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాయనున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ కౌన్సిలర్ వెంకట కొండయ్య, టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, ఆవుల రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేట్ పరం చేయటం అన్యాయం

**ఎంపీపీ ఎంపీపీ లక్షుమయ్య,**

చాపాడు మేజర్‌న్యూస్ : ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేట్ పరం చేయటం అన్యాయమని చాపాడు మండల అధ్యక్షులు టి. లక్ష్మయ్య అన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంలో బుధవారం మండల పరిధిలోని కుచ్చు పాప గ్రామంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకి విరుద్ధంగా.. నిరంకుశత్వంతో ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటే ఉద్యమాలు పుడతాయని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ అలా పుట్టిన ఉద్యమమే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అన్నారు. కుచ్చుపాప గ్రామంలో రచ్చబండ మరియు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామ ప్రజలతో సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు చింతకుంట సుబ్బారెడ్డి, పాలూరు రామసుబ్బారెడ్డి, వై.యస్.ఆర్.సిపి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి,గూడూరు మహమ్మద్ దస్తగిరి, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,



## భారీ వర్షానికి కూలిన శ్రీ బ్రహ్మంగారి ఇల్లు

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు సజీవ సమాధినిష్ఠ వహించిన కూతవేటి దూరంలో స్వామివారు 420 సంవత్సరాల క్రితం సంసార జీవితాన్ని కొనసాగించిన ఇల్లు నేడు భారీ వర్షాలకు కుప్పకూలింది ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న ఇంటిలో ఒకపక్క భాగంలో తడిసి కుప్పకూలిన సంఘటన చోటుచేసుకుంది ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ చెరుకూరి శ్రీదర్ సందర్శించి మఠం యాజమాన్యం ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వుంటే జరిగి ఉండేది కాదని, మరల నాలుగు, ఐదు నెలల లోపల కొత్తగా నిర్మాణం చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులు ఇంజనీర్ లకు తేజియజేసారు, ఆయన వెంట అర్ డి ఓ చంద్రమోహన్,దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్,తహసీల్దార్ కార్తీక్, ఎం పి డి ఓ రామచంద్రా రెడ్డి,మఠం మేనేజర్ ఈశ్వరయ్య చారి ఘటనా స్థలానికి చేరుకొని కూలిన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మఠం అనుసంధానమైన శ్రీ స్వామివారి నివాస గృహము శిథిలా వ్యవస్థలో ఉన్నందున వారం రోజులకు కురుస్తున్న వర్షాల కారణంగా కొద్దిరోజులుగా నివాస గృహ దర్శనాన్ని నిలుపుదల చేయడం జరిగిందని అయితే అర్థరాత్రి సమయంలో గోడ నాని కుప్పకూలిందని ఆ సమయంలో బ్రహ్మంగారి దీవెనలతో ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని దీని పునరుద్ధించుటకు కర్ణాటక బెంగళూరు వాస్తవ్యులు విశ్వబ్రాహ్మణ సంఘం వారు ముందుకు వచ్చారని దేవాదాయ శాఖ ఇంజనీర్ వారి ఉత్తర్వులు రాగానే ప్రారంభిస్తామని వారు తెలిపారు అంత వరకు స్వామీ వారి నివాహం దర్శనం నిలుపుదల చేస్తున్నట్లు వారు తెలిపారు అటు బ్రహ్మంగారి భక్తులు ఎంతో ప్రాచుర్యం కలిగిన బ్రహ్మంగారి నివాసం రక్షణ బాధ్యతను మఠం దేవస్థానం పర్యవేక్షించి భక్తుల మనోభావాలను కాపాడాలని వారు తెలిపారు. జిల్లా అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, తెలుగుదేశం మండలాధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి,సొసైటీ అధ్యక్షుడు యాల్లటూరుసాంబశివారెడ్డి ,తెలుగుదేశం మండల నాయకులు ఎస్పార్ శ్రీనివాసులు రెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, పూజా శివయ్య యాదవ్, మేకల సుధాకర్, పూర్వప్పు మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి, వీరం భట్లయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి, పి పి ఎన్ ప్రసాద్ కూలిన ఇంటిని పరిశీలించారు.



## దోమలు పుట్టకుండ చర్యలు తీసుకోవాలి.!

### వైద్యాధికారి వినయ్ కుమార్



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్:** మన ఇంటి పరిసర ప్రాంతాలలో దోమలు పుట్టకూడదు అదేవిధంగా కుట్టకూడదని అని తొట్టిగారి పల్లె వైద్యాధికారి వినయ్‌కుమార్ అన్నారు. బద్వేల్ మండలం తొట్టిగారి పల్లెలో బుధవారం దోమలను నివారించాలంటూ భారీ ర్యాలీ జరిగింది. పరిసరాలను శుభ్రంగా పెట్టుకోండి. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించండి. దోమల నివారణకు దోమతెరలు శ్రేయస్కరం అంటూ, నినాదాలు చేస్తూ, ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ, దోమలను నివారించాలంటే లార్వాను పూర్తిగా నివారించాలన్నారు. నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. బద్వేల్ చెరువు, సగిలేరు పుటాయి పల్లె, గొడుగునూరులలో నీటి వలన ఎలాంటి ప్రమాదం లేదన్నారు. వైద్య సిబ్బంది 24 గంటలు విధులలో ఉన్నారన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి మాట్లాడుతూ, ప్రతిరోజు లార్వా, ఫీవర్‌పై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామన్నారు, ఫీవర్, ఇతర జబ్బులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు పోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ చంద్రావతి, టీవీ సూపర్వైజర్ ప్రసాద్, వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, ఏఎన్ఎం ఆశాలు, ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి నాయకుని ఆధ్వర్యంలో వీధుల్లోని నీరు తొలగింపు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలోని వినాయక నగర్ సున్నంబట్టి వీధిలో రోడ్డుపై నిలిచి ఉన్న నీటిని ఇక్కడి ప్రజల సౌకర్యార్థం ఆ వార్డుకు చెందిన కూటమి నాయకుడు తుంగ చంద్రమోహన్ యాదవ్ ప్రత్యేక శ్రద్ధతో బుధవారం నీటి తొలగింపు చర్యలు చేపట్టారు. మొంథా తుఫాన్ వల్ల సున్నంబట్టి వీధుల్లోని నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇక్కడి ప్రజలు పడుతున్న అగసాట్లను గుర్తించిన కూటమి నాయకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డోజర్ తో నీటిని తొలగింపు చర్యలు చేపట్టారు. మున్సిపల్ అధికారుల సహకారంతో రోడ్డుపై నిలిచి ఉన్న నీటిని సమీపంలో ఉన్న డ్రైనేజీలోకి మళ్లించారు. అంతకుముందు డ్రైనేజీలో ఉన్న పూడికలను తొలగించారు.

## వేమలూరు వంతెనపై రాకపోకలు నిషేధం

### అట్లూరు తహసీల్దారు సుబ్బలక్ష్మమ్మ



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం లోని వేమలూరు వంతెన పైకి తుఫాను నేపథ్యంలో సోమశిలముంపు నది జలాలు వరద ఉధృతి రోజురోజుకీ పెరుగుతుండడంతో బుధవారం నాటికి సోమశిల డ్యామ్‌లో 68.92 టీఎంసీల నీటిమట్టం నిలువ పెట్టడంతో వేమలూరు వంతెన పైకి ఒకటిన్నర అడుగు మేర నీటి ప్రవాహం ఉధృతిగా ప్రవహిస్తోంది బుధవారం అట్లూరు మండల తహసిల్దారు సుబ్బలక్షుమ్మ రెవెన్యూ సిబ్బందితో కలిసి వంతెనపై ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు ప్రజలు వంతెనపై దిగి నడిస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందని ముందస్తు జాగ్రత్తగా రహదారికి అడ్డుగా కంప వేయించి ప్రజలెవరూ నీటిలో దిగి నడవవద్దని వాహనాలను వంతెనపై నడపకూడదని తెలియజేశారు. తుఫాను నేపథ్యంలో ప్రజలందరూ సురక్షిత ప్రాంతాలలో ఉండాలని వర్షాలకు ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన రెవెన్యూ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అట్లూరు తాహసిల్దారు సుబ్బలక్షుమ్మ, ఆర్ఐ రమణ, విఆర్ఓ సుబ్బన్న, విఆర్ఏ నాగేశం పాల్గొన్నారు.

## కేవలం సంతకం కాదు- కోటి గుండెల నిరసన

### ఊపందుకున్న కోటి సంతకాల సేకరణ
### వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపట్టిన ప్రజా ఉద్యమం ఊపందుకుంది. కోటి సంతకాల సేకరణ శరవేగంగా సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం 28వ వార్డు సాయిబాబా గుడి ఆవరణంలో వైయస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన వార్డు కౌన్సిలర్ గుల్జార్ బేగం, చైర్మన్ వరప్రసాద్ పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ ల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ ప్రజాదరణతో నిర్వహించారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే ప్రజలకు తీవ్రమైన నష్టాలు కలుగుతాయి. పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యను పొందే అవకాశం కోల్పోతారు. ఆసుపత్రుల్లో చికిత్స ఖరీదుగా మారి సాధారణ ప్రజలకు వైద్యం అందకపోవచ్చు. పల్లెల ప్రజలకు ఆరోగ్య సేవలు దూరమవుతాయి. ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉద్యోగ భద్రత దెబ్బతింటుంది. అంతేకాక ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వ నియంత్రణ తగ్గిపోవడం వల్ల సమాజం మొత్తానికి నష్టం జరుగుతుంది. అందుకే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని తెలియజేస్తూ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవి అంకన్న వైఎస్ఆర్సిపి నాయకులు షేక్ మస్తాన్వలి, లక్ష్మీనారాయణ, రఫీ, సురేందర్ రెడ్డి, వీరారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంచికి నిలువెత్తు నిదర్శనం రాచినేని శ్రీను

### – నేడు జన్మదిన వేడుకలు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** మంచికి, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు. గురువారం ఆయన జన్మదిన వేడుకలను చేపట్టేందుకు అభిమానులు పలు సేవా కార్యక్రమాలను సిద్ధం చేశారు. నిత్యం ప్రజల కోసం, సమస్యల పరిష్కారానికి కృషి చేసే నిజమైన అంకిత భావాలు కలిగిన వ్యక్తిగా ఆయన ప్రజల్లో గుర్తింపు పొందారు. అలాగే మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిలకు విధేయత చూపుతూ ప్రజల పక్షాన నిలబడే వ్యక్తి రాచినేని శ్రీనివాసులు. జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ప్రజలకు అండగా నిలవాలని ఆయన అభిమానులు భగవంతున్ని ప్రార్థించారు.

## సచివాలయ ఉద్యోగస్తులు సమయపాలన పాటించాలి



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని లింగారెడ్డిపల్లె గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరూ సరియైన సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్ తెలిపారు. బుధవారం ఆయన హృదయ పేట గ్రామంలో లీకేజ్ అయిన పైపు లైన్ ను వచ్చి పరిశీలించారు. అనంతరం లింగారెడ్డి పల్లె గ్రామ సచివాలయానికి వెళ్లి హాజరును పరిశీలించారు. మెంతా తుఫాన్ లో భాగంగా ఎక్కడైనా ఇల్లు పడిపోయినట్లయితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే రాత్రి కాలంలో చెరువులు గండి పడినట్లయితే సంబంధిత వీఆర్వోకు వెంటనే తెలియపరచాలన్నారు. త్రాగునీటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని, హృదయ పేట ఎస్సీ కాలనీలో పైప్ లైన్ లీకేజీ, మరియు స్మశాన స్థలం దగ్గరికి పోయేందుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లను వెంటనే తొలగించాలని పంచాయతీ సెక్రెటరీ తబితాకు తెలియజేశారు.

## వాన నీటిని తొలగిస్తున్న పంచాయతి రాజ్ ఇంజనీర్ పంచాయతీ సెక్రటరీ




**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండల కేంద్రంలోని పోరుమామిళ్ల కలసపాడు రోడ్డు లో రాత్రి వచ్చిన నీటిని అధికారులు వెంటనే చర్యలు తీసుకున్నారు మండల పంచాయతి సెక్రటరీ సృజన పంచాయతీరాజ్ ఇంజనీర్ జెసిపి ద్వారా మెయిన్ రోడ్ లో ఉన్న నీటిని తొలగించి కాలువ ద్వారా తెలుగు గంగ కాలవలోకి పంపియడం జరిగినది వారికి గ్రామ ప్రజలు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రక్తదానం మహాదానం

### మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** పోలీసులు శాంతి భద్రతలను కాపాడటంతో పాటు సేవా కార్యక్రమాలలో కూడా ముందు వరుసలో ఉంటారని మైదుకూరు సబ్ డివిజనల్ అధికారి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాలల్లో భాగంగా బుధవారం మైదుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డీఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మేఘా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. రక్తదానం మహాదానమని. రక్తదానం ఆపద సమయంలో మనిషి ప్రాణాలను కాపాడే పవిత్ర కార్యక్రమమన్నారు. మనం దానం చేసిన ప్రతి రక్తం బొట్టు ఇతరుల ప్రాణాలను కాపాడటానికి ఉపయోగపడుతుందన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. ఈఈ ఈ రక్త దాన కార్యక్రమంలో దాదాపు 60 మంది పోలీస్ఈ ఈ రక్త దాన కార్యక్రమంలో దాదాపు 60 మంది పోలీస్ అధికారులు సిబ్బంది రక్తదానం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.రమణా రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకరయ్య, కాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్, బద్వేల్ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ లింగప్ప, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, మైదుకూరు సబ్ ఇన్స్పెక్టర్లు చిరంజీవి, సుబ్బారావు, ఏఎస్ఐ రాంభూపాల్ రెడ్డి, మైదుకూరు సబ్ ఇన్స్పెక్టర్ పరిధిలోని పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## పాస్ పోర్టు పోయినది

వైయస్సార్ జిల్లా, రైల్వే కోడూరు, పెదపాడు వి.లక్ష్మీగారిపల్లికి చెందిన కొప్పం వెంకట నరసమ్మకు చెందిన K2569118 నెంబరు గల పాసుపోర్టు పోయినది. Date of issue : 17-02-2012, Date of Expiry : 16-02-2022, HYDF 0318611, దొరికినచో క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

**అడ్రస్ :** గోపవరం సావిత్రి, W/o గోపవరం రోసిరెడ్డి. 1/50 ఉప్పరపల్లి (పోస్టు) చెన్నూరు మండలం. వైయస్సార్ జిల్లా. ఆంధ్రప్రదేశ్ - 516162, సెల్ : 90325 78267.

## భూమి పాస్ బుక్ పోయినది

వేముల మండలం వేల్పుల గ్రామంలోని రాగి పిండి, నాగేశ్వర రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి వారి భూమి పాసుబుక్ పోయినది. పాస్ బుక్ ఖాతా నెంబర్ 624, సర్వేనెంబర్115/3 విస్తీర్ణం 1.2800 వారి పాసుబుక్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయవలసిందిగా ఫోన్ నెంబర్ 6303559595, 95050 59031 కోరుకుంటున్నాము.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రజల ఆస్తి వాటిని ప్రైవేటుపరం కాకుండా కాపాడుకుందాం

**– బలపనూరు గ్రామంలో కోటి సంతకాల సేకరణ – వైసిపి సింహాద్రిపురం మండల అధ్యక్షుడు – దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి**

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,వై ఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వరియంలో సింహాద్రిపురం వైసిపి మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా,కోటి సంతకాల సేకరణలో భాగంగా బుధవారం పులివెందుల తాలూకా సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామం నందు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో వైసిపి నాయకులు రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే ప్రజలకు తీవ్రమైన నష్టాలు కలుగుతాయి. పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యను పొందే అవకాశం కోల్పోతారు. ఆసుపత్రుల్లో చికిత్స ఖరీదుగా మారి సాధారణ ప్రజలకు వైద్యం అందకపోవచ్చు. పల్లెల ప్రజలకు ఆరోగ్య సేవలు దూరమవుతాయి. ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉద్యోగ భద్రత దెబ్బతింటుంది. అంతేకాక ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వ నియంత్రణ తగ్గిపోవడం వల్ల సమాజం మొత్తానికి నష్టం జరుగుతుంది. అందుకే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, మూడు రోజుల నుండి ఇప్పటివరకు 20 పంచాయతీలకు గాను దాదాపు



ఇప్పటికే 15 పంచాయితీలు పూర్తిచేసుకుని మిగతా పంచాయతీలు కూడా 4వ తేదీ ర్యాలీ లోపల అన్ని పంచాయితీలు పూర్తి చేసి మకున్నటువంటి 10,000 టార్గెట్ రీచ్ అవుతాం అని తెలియజేస్తూ సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ అబ్సర్వర్స్ , ఆర్ హృషికేశవ రెడ్డి లోమడ కిషోర్ రెడ్డి , హిమకుంట్ల బలపనూరు వైస్సార్సీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు,,,

# జనంతో మమేకంబి ప్రజా సమస్యల పరిష్కారానికి బీటెక్ రవి భరోసా



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పనిచేయడం జరుగుతుందని వాటిలో భాగంగా బుధవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి ప్రజలు తమ సమస్యలతో తరలివచ్చారు. వచ్చిన ప్రతి ఒక్కరినీ బీటెక్ రవి ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని, వాటి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్జీలన్నింటినీ స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, త్వరితగతిన పరిష్కారం లభించేలా చూస్తానని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షా ప్రభావితం వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**సిపిఐఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానుయేలు**



**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** ముంతా తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం బద్వేల్ మండలం గుండం రాజుపల్లె వద్ద ఇటీవల మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న సిపిఐ బృందం ఈ సందర్భంగా ఇమ్మానియేలు మాట్లాడుతూ. రైతులు ఒక ఎకరా పొలం పెట్టాలంటే దాదాపుగా 30 నుంచి 40 వేల రూపాయల వరకు ఖర్చు వస్తుందని తీరా పంట చేతికి వచ్చే సమయాన ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గ వ్యాప్తంగా చాలా ప్రాంతాలలో నీట మునిగిందని అలాంటి ప్రాంతాలను అధికారులు పర్యటించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వారు అన్నారు, అసలే గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను ఈ రాష్ట్రంలో మనం చాలా చూస్తున్నాం అలాంటి పరిస్థితి రాకుండా అధికారులు చొరవ తీసుకొని వారిని ఆదుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, శీను, సిపిఐ నాయకులు వెంకటేష్ ,సుధాకర్ ,ప్రసాద్, రైతులు భీమయ్య నారాయణ పాల్గొన్నారు

# ప్రజా వైద్యం-ప్రజలహక్కు

**కోటి సంతకాల సేకరణ కార్యక్రమం**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మన అధినాయకుడు జగన్ మోహన్ రెడ్డి మరియు జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు మెడికల్ కాలేజ్ ప్రవేటికరనుకు వ్యతిరేకంగా ప్రజా వైద్యం – ప్రజలహక్కు కార్యక్రమం లో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారంమెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా 15 వార్డు ఎర్రగుడిపల్లి లో వైయస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన మునిసిపల్ చైర్మన్ వర ప్రసాద్ , మున్సిపల్ పట్టణ అధ్యక్షులు శ్రీ గంగాధర్ రెడ్డి పట్టణఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్ కౌన్సిలర్ పురుషోత్తం ,మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్ ,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి , వైసీపీ నాయకులు కృష్ణమూర్తి ,సూర్య నారాయణ . మహిళా అధ్యక్షురాలు గురివింటి ఎల్లమ్మ ఆధ్వర్యం లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు వైయస్ మనోహర్ రెడ్డి వరప్రసాద్ కోళ్ల భాస్కర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటు పరం చేయడం వల్ల జరిగే అనర్థాలు గురించి ప్రజలకు వివరిoచంగా స్వచ్ఛందంగా ప్రజలు అందరూ సంతకాలు చేయడం జరిగింది. ఈ కార్య క్రమం లో సుబ్బయ్య ఓబులేసు నరసింహులు మోట శీను రాజా ,సుమిత్ర,,వినోద్ కార్తీక్, దేవి,వెంకటస్వామి మహిళలు పాల్గొన్నారు.

# విస్తృతంగా కోటి సంతకాల సేకరణ



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం తీసుకన్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయంపై ప్రజాగ్రహం వ్యక్తమవుతోంది. వైకాపా మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని సైదాపురం గ్రామంలో బుధవారం'కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టార్ను ఈ సందర్భంగా వారు జగనన్న పాలనలో ప్రజలకు అందుబాటులోకి వచ్చిన వైద్య విద్యను ప్రస్తుత ప్రభుత్వం కక్షతో ప్రైవేటీకిచడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశార్ను ఈ కార్యక్రమంలలో అగడూరు ఎంపిటిసి కొప్పల శివశంకర్ రెడ్డి దాసరి శశికాంత్ రెడ్డి అంకిరెడ్డి సురేష్ రెడ్డి(చంటి) మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుజ్జుల నాగేశ్వర రెడ్డి జింకా అశ్వని కుమార్ ఆదర్శ ఓబుల్ రెడ్డి అమరేశ్వర రెడ్డి మార్తల గురు మోహన్ రెడ్డి జిల్లా వైస్సార్సీపీ యువజన విభాగ కార్యవర్గ సభ్యుడు యస్ లక్ష్మి రెడ్డి కొప్పల బంగారు మునెయ్య కుడుముల మధుసూదన్ రెడ్డి చల్లా రమేష్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటితో ఎర్రగుంట్ల ప్రజల అగచాట్లు

**-మురుగు కాలువల శూన్యం -ప్రణాళిక లేకుండా సిమెంట్ రోడ్లు -వర్షాకాలం నడిచేందుకు కూడా వీలు లేదు -పట్టించుకోని ప్రజాప్రతినిధులు**

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** జిల్లాలో పారిశ్రామిక ప్రాంతంగా ఎర్రగుంట్ల ఖ్యాతి పొందింది. అయితే పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న రీతిలో పురపాలిక అభివృద్ధికి నోచుకోక అధ్వాన్నంగా మారింది. వర్షాకాలం సముద్రాన్ని తలపిస్తూ పట్టణంలోని అనేక ప్రాంతాలు జలమయంలో చిక్కుకుంటాయి. సిమెంటు రోడ్లు మురుగు కాలువలు లేని కారణంగా తేలికపాటి వర్షాలకే అనేక వీధులు నడిచేందుకు కూడా వీలుపడని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయి. వర్షపు నీరు, ఊట నీరు నిల్వ ఉండి దుర్గంధం మధ్య నివసిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉంది. పందులు, వీధి కుక్కలు, దోమలతో పాటు విష కీటకాలు సర్పాలతో సహా జీవనం చేయాల్సి వస్తోందని పలు ప్రాంతాల నివాసితులు చేస్తున్న ఆర్తనాదాలు దురదృష్టవశాత్తు పాలకవర్గాలకు వినిపించకపోవడం దురదృష్టకరం. పురపాలిక పరిధిలోని సుందరయ్య నగర్, ప్రకాష్ నగర్ కాలనీ, ఎర్రబ్బ చేలు, కటిక బజారు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ప్రాంతాలు ప్రస్తుతం వర్షపు నీటితో నిండి ఉన్నాయి. అంతెందుకు కడప రోడ్డు లోని ప్రధాన జాతీయ రహదారిపై నీరు సమృద్ధిగా నిలిచి ఉంది. వర్షం నీటి కారణంగా జిల్లా పరిషత్ కుంట పోరంబోకు గుంతలు నిండి అవి జీవనదిలా ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న తీరు ఎర్రగుంట్ల పరిస్థితికి అద్దం పడుతుంది. వర్షం కురిసిన ప్రతిసారి ప్రధాన రోడ్లపై నిలిచిన నీటిని మోటార్ల సాయంతో తోడేందుకు మున్సిపల్ యంత్రాంగం కృషి చేస్తుంది. కానీ



మురుగు కాలువలు లేకుండా సాధ్యమయ్యే పనేనా అంటూ స్థానికులు వ్యాఖ్యానిస్తుండడం ఆలోచించదగ్గ విషయం. వీధుల లోని వర్షపునీరు ప్రధాన రహదారులకు చేరుకునేలా సిమెంట్ రోడ్లు ఉండాలి. ప్రధాన రహదారులకు ఇరువైపులా మురుగు కాలువలు ఉంటే ప్రయోజనం ఉంటుంది. కానీ అలాంటి పరిస్థితి లేదు. ఫలితంగా పట్టణంలోనే అత్యధిక జనావాస ప్రాంతాలు నేడు మురికి కూపాలుగా దర్శనమిస్తున్నాయి. ప్రత్యేక నిధులు మంజూరు కాగితాలకే పరిమితం కావడంతో అభివృద్ధి పనులు సాధ్యం కావడం లేదు. చిత్తశుద్ధి లోపించిన ప్రజాప్రతినిధుల కారణంగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితిలో ఎలాంటి పురోగతి లేదు. తద్వారా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన నెరవేరని కలగా మిగిలిపోయింది.

# సంతకోవ్వురు గ్రామంలో వైసీపీ నేతల ప్రజా ఉద్యమం



**పులివెందుల రూరల్ మేజర్‌న్యూస్ :** కోటి సంతకాల సేకరణ మండల పరిధిలోని సంతకోవ్వురు గ్రామంలో బుధవారం జెడ్పిటిసి బండి లక్ష్మీనారాయణమ్మ,వైకాపా మండల పరిశీలకుడు బండి రామముని రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం కార్యక్రమం ప్రారంభించార్ను కోటి సంతకాల గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల నుండి సంతకాలు సేకరించార్ను ఈ కార్యక్రమంలో బండి హరిముకుందా రెడ్డి బండి రామెహన్ రెడ్డి బండి చంద్రమోహన్ రెడ్డి బండి చంద్ర ఓబుల్ రెడ్డి దాసరి గంగరాజు ఎటూరు శేషారెడ్డి ఎటూరు లక్ష్మి రెడ్డి శనివారపు చలమారెడ్డి రామిరెడ్డి తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తుపాకుల రామాంజనేయులు నేత్రదానం





**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన తుపాకుల రామాంజనేయులు (55 సంవత్సరాలు) బుధ వారం మరణించడం తో ఆయన కుమా రుడుముని శేఖర్,కుమార్తె ప్రణీత,కోడలు కరిష్మా, అల్లుడు బ్రహ్మయ్య లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ అరవింద్ తో కలిసి మృతుని గ్రామానికి వెళ్లి వారి స్వగృహం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్బంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ నేత్రదానం చేయడానికి వయసు పరిమితం లేదని, నేత్రదానం చేయాలనే మనసు ఉండి కుటుంబ సభ్యుల అంగీకారం ఉంటే చాలు కావున మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం వలన అంధత్వం తో బాధ పడుతున్న ఇద్దరు అంధులకు చూపు బృహత్కార్యానికి ప్రతి కుటుంబం అంగీకారం గా ఉండేందుకు నేత్రదానం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన వయసు పరిమితం లేని నేత్రదానం చేసేందుకు 9966509364 కి సంప్రదించవలసినదిగా ఆయన కోరారు. ఈ సందర్బంగా నేత్రదానానికి అంగీకరించిన రామాంజ నేయులు కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం కాకుండా కాపాడుకుందాం

**– అయిదవ వార్డులో కోటి సంతకాల సేకరణ – రచ్చబండ కార్యక్రమంలో – మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని జండా మాను వీధి 5వ వార్డు నందు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలు పులివెందల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి అధ్యక్షతన, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కడియాల లక్ష్మీనారాయణ, వార్డు కౌన్సిలర్ ఖాదర్, పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లాహ్.. పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి వారితో ముఖాముఖిగా మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ ప్రజాదారణ ఎంతో విశిష్ట లభించిందని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే ప్రజలకు తీవ్రమైన నష్టాలు కలుగుతాయి. పేద మరియు మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యను పొందే అవకాశం కోల్పోతారు. ఆసుపత్రుల్లో చికిత్స ఖరీదుగా మారి సాధారణ ప్రజలకు వైద్యం అందకపోవచ్చు. పల్లెల ప్రజలకు ఆరోగ్య సేవలు దూరమవుతాయి. ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉద్యోగ భద్రత దెబ్బతింటుంది. అంతేకాక ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వ నియంత్రణ తగ్గిపోవడం వల్ల సమాజం మొత్తానికి నష్టం జరుగుతుంది. అందుకే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకుండా కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని గడపగడపకు తెలియజేస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఓతూరు రసూల్, కౌన్సిలర్ రాజశేఖర్, కో ఆప్షన్ చంద్రమౌళి, తోటం శెట్టి హరి, పట్టణ ముస్లిం నాయకుడు షబ్బీర్ ధర్మకర్త ఖాదర్ భాషా షఫీ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి చెరువులను కాపాడాలి

**– మాజీ ఎమ్మెల్యే విజయమ్మ.. – బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని చెరువులను అధికారులతో కలిసి పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ... – విపత్తుల కారణంగా చెరువు కట్టలు తెగిపోకుండా జాగ్రత్త తీసుకోవాలి – ముంపు గ్రామాలను పునరావాసాలకు తరలించాలి.. – చెరువులు నిండిన తర్వాత వరదను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్ళించాలి – అవసరమైతే తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి**



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావంతో ఆకస్మికంగా భారీ వరద నీరు చేరుతుండటంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులలో నీరు ప్రమాద స్థాయికి చేరుకుంటుంది. బద్వేల్ మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ బుధవారం నాడు ఇరిగేషన్ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి నియోజకవర్గంలోని పలు చెరువులను పరిశీలించారు. గోపవరం మండలంలోని సంద్రపల్లి చెరువు, సంగసముద్రం చెరువులను అధికారులతో కలిసి పరిశీలించారు. కాగా మంగళవారం నాడు చెన్నంపల్లి చెరువును పరిశీలించిన విషయం తెలిసిందే. చెరువుల్లోకి చేరే ఆకస్మిక వరద నీరుని అంచనా వేసి చెరువు కట్టలు తెగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. చెరువు కింద ముంపు గ్రామాలను నీటి ప్రవాహం అంచనా వేసి ప్రమాదం జరగకముందే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు. చెరువులు నిండి అలుగు ద్వారా నీరు ప్రవహించడం కంటే అధికంగా వరద వస్తుంటే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వరద నీటిని మళ్లించి చెరువు కట్టలు తెగిపోకుండా కాపాడాలన్నారు. అవసరమైతే చెరువు కట్టలకు మరమ్మత్తులు చేసి నీటిని ఇతర మార్గాలకు మళ్లించి చెరువులను కాపాడాలన్నారు.

## గుడిపాడు లో ప్రైవేట్ కాలేజీలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం తీసుకన్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయంపై ప్రజాగ్రహం వ్యక్తమవుతోంది. వైకాపా మండల నాయకులు తుమ్మల చిన్న (వెంకటరెడ్డి )ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో బుధవారం 'కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టార్ను ఈ సందర్భంగా తుమ్మల చిన్న, సర్పంచ్ రాజుపాలెం మహబూబ్ షరీఫ్ లు మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రజలకు అందు బాటులోకి వచ్చిన వైద్య విద్యను ప్రస్తుత ప్రభుత్వం కక్షతో ప్రైవేటీకిచడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశార్ను ప్రవేట్ కాలేజీలకు వ్యతిరేకంగా రాష్ట్ర వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుతో మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర వైకాపా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆదేశాల మేరకు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి సారథ్యంలో కోటి సంతకాల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ మానుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపాడు పంచాయతీ వైఎస్ఆర్సిపి కార్యదర్శి పోలక వీరారెడ్డి , వైకాపా నాయకులు నంద్యాల శివ ప్రతాపరెడ్డి, ఎర్రగుంట్ల నాగమోహన్ రెడ్డి, వై మస్తాన్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ నేపథ్యంలో గోపవరం మండలంలోని చెరువులను పర్యటించిన మాజీ ఎమ్మెల్యే..



**బద్వేల్ ( గోపవరం) మేజర్‌న్యూస్ :** మొందా తుఫాన్ నేపథ్యంలో గోప వరం మండలంలోని సంద్రపల్లి చెరువును, సంగసముద్రం చెరువును పరిశీలించిన బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ గారు బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, ఎంఎస్ఓగోపవరం, ఎస్ ఈ, డి ఈ, ఇరిగేషన్ మరియు తహశీల్దార్, గోపవరంలతో కలిసి గోపవరం మండలంలోని సంద్రపల్లి చెరువును, సంగసముద్రం చెరువును పరిశీలించారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ చెరువుకు నీటి ప్రవాహం ఎక్కువ రావడంతో చెరువు తెగకుండా ఉండే దానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, గోపవరం మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గోపవరం సొసైటీ అధ్యక్షుడు టెంకాయల నాయుడు ,వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, మల్లెంకొండ దేవస్థాన చెర్మన్ మల్లెం కొండయ్య, రామసుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, సాలువ ఆదామ్, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

# హరిహర పుత్ర అయ్యప్పకు విశేష పూజలు

**అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం – స్వామియే శరణమయ్యప్ప**

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి వద్ద వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామికి విశేష పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు గురుస్వామి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో హరిహర పుత్రునికి పంచామృతాభిషేకం సహస్రనామార్చన బిల్వార్చన కర్పూర హారతులు అనంతరం అయ్యప్ప స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకటరామిరెడ్డి కన్య స్వాములకు మరి ఇతర స్వాములకు భక్తి మార్గాలు తెలియజేస్తూ ,అయ్యప్ప పూజలో ముఖ్యంగా గణపతి, సుబ్రహ్మణ్య స్వామిలను పూజించి, ఆ తర్వాత అయ్యప్పస్వామిని పూజిస్తారు. "

### శరణు ఘోష

శ్రీ అయ్యప్ప నినాదాలు", మరియు "శ్రీ అయ్యప్ప స్వామి పంచరత్నములు" వంటివి అయ్యప్ప పూజలో ముఖ్యమైనవి. పవిత్రమైన పదునెట్టాంబడి (18 మెట్లు) పూజ, మహా పడి పూజ వంటివి కూడా ముఖ్యమైన ఆచారాలు.

### పూర్వాంగ పూజ

పూజ ప్రారంభించే ముందు, గణపతిని, సుబ్రహ్మణ్యస్వామిని పూజించాలి.

### శరణు ఘోష

అయ్యప్ప నామాన్ని జపించడం, "శరణు ఘోష"తో స్వామిని ఆరాధించడం ఒక ముఖ్యమైన ప్రక్రియ.

### పంచరత్నములు

శ్రీ అయ్యప్ప స్వామి పంచరత్నములు" (ఐదు రత్నాల వంటి స్తోత్రాలు) పఠించడం విశేషమైనది.



### మహా పడి పూజ

పదునెట్టాంబడికి సంబంధించిన ఈ పూజ అత్యంత పవిత్రమైనది. షోడశోపచార పూజ: షోడశోపచార పూజ (పదహారు రకాల సేవలతో చేసే పూజ) కూడా అయ్యప్పకు చేస్తారని స్వాములకు అయ్యప్ప స్వాములకు భక్తి సూచనలు సలహాలు వివరించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను అయ్యప్ప స్వాములకు అందజేశారు.

# మైత్రి లే అవుట్ లో కోటి సంతకాల సేకరణ

## ప్రజా ఉద్యమానికి ప్రజల నుండి విశేష స్పందన

**పులివెందుల మేజర్‌న్యూస్ :** మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన ప్రజా ఉద్యమం కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష ఆదరణ మద్దతు లభిస్తోంది, పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో వైయస్ మనోహర్ రెడ్డి సమక్షం లో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని మైత్రి లే అవుట్, జెండా మాను వీధి, యర్రగుడి పాలెం, దర్గా కాలనీ తదితర ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేదల వైద్యం, విద్యా కోసం కరోనా విపత్కర పరిస్థితులు ఎదురైనా కూడా లెక్కచేయకుండా దాదాపు 8500 కోట్లతో 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే వాటిలో 11 మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం తీసుకోవడం పేదల కడుపు కొట్టడమే అని, ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే విరమించుకునేలా ప్రజలంతా రోడ్లపై కి వచ్చి నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర నాయకులు చంద్రమౌళి,రసూల్ సంబంధిత వార్డ్ కౌన్సిలర్ లు పురుషోత్తం, ఖాదర్ బాషా, గుల్జార్, కో ఆప్షన్ చంద్రమౌళి, వైసీపీ నాయకులు మోటా రాజశేఖర్,కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, నూరుల్లా,కడియాల లక్ష్మి నారాయణ , హరి, మారుతి రెడ్డి, సురేంద్ర రెడ్డి,



మోడం రఘునాథరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీరాములు, కమల్ భాష, వెంకటసుబ్బయ్య, రామకృష్ణ, రఘు రాములుతదితరులు పాల్గొన్నారు

# తుఫాను హెచ్చరికతో: పీబీసీ రిజర్వాయర్ గేట్లు ఎత్తిన (హెచ్,ఎల్,సి,) చేర్మెన్ జోగిరెడ్డి





**నలింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్ను (హెచ్,ల్,సి,) చైర్మన్ శ్రీ మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజల భద్రతే మా ప్రథమ లక్ష్యం అందుకని భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో, ముందుజాగ్రత్తగా బుధవారం గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే వరద ఉధృతి ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున, అవసరమైతే రిజర్వాయర్ అన్ని గేట్లు ఎత్తివేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నారు.రిజర్వాయర్ దిగువ ప్రాంతాలలో నివసించే ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని, నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరూ అధికారులు జారీ చేసే సూచనలను తప్పక పాటించాలి.అని ఆయన అన్నారు. అలాగే జలవనరుల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జన వనరుల శాఖ అధికారులు, పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య, లింగాల మండలాధ్యక్షుడు యమ్మనూరు విశ్వనాథరెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, పార్నపల్లి టిడిపి నాయకులు ధనుంజయ నాయుడు, మరియు మండల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చినుకులు పడితే మడుగులే

## ఆర్కే నగర్ లో అధ్వానంగా రోడ్లు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** 25 సంవత్సరాలుగా ఈ అభివృద్ధి పాలక ప్రభుత్వాలకు ఏమాత్రం పట్టడం లేదని, పోరాటాలతో నిర్మించుకున్న ప్రాంతం కనుకనే దీనిపైన సవతి ప్రేమ చూపుతున్నారని,ఓట్లు వేసిన ప్రజల రుణం తీర్చుకునే ఆలోచనే ఉంటే! తక్షణమే రోడ్లు, డ్రైనేజ్ కాలువలు నిర్మించాలని,రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు.బుధవారం ఆర్ సి పి ప్రతినిధుల బృందంతో ఆ ప్రాంతంలో పర్యటించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆర్కె నగర్ లో నడవాలి అనుకునేవారు ముందుగా సర్కస్ లలో పనిచేసి రావాలని, ఈత కొట్టడం కూడా వచ్చి ఉండాలని, అలాంటి వారు మాత్రమే ఈ ప్రాంతంలో తిరగగలరని, సాధారణమైన మనుషులు, పిల్లలు, మహిళలు, ముసలివారు ఇంటి నుంచి బయటికి అడుగుపెట్టే పరిస్థితి లేదని, ఇళ్లల్లో కూడా నీరు చేరడంతో అక్కడ ఉండలేని పరిస్థితి నెలకొందని, గత మేయర్ సురేష్ బాబు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతంలో అభివృద్ధి మాట దేవుడెరుగు! కనీస అవసరాలు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మంచినీటికి కుడా నోచుకోలేదని అన్నారు.ఈ ప్రాంతంలో వర్షం పడితే రోడ్లు మడుగులను తలపిస్తున్నాయని, రోడ్డుపై నడవలేక వృద్ధులు మహిళలు కిందపడి అవిటివారుగా మారుతున్నారని,వీటి పైన డజన్ల సార్లు అధికారులకు తెలియజేసిన ఏమాత్రం స్పందన లేదని,ఈ ప్రాంతంలో నివసించేవారు వారి చెల్లించే



పన్నుల రూపంలో కార్పొరేషన్ ఆదాయం పెంచడానికి మాత్రమే ఉపయోగపడుతున్నారని తెలిపారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా! ఎంతమంది అధికారులు మారినా! ఆర్కే నగర్ లో రోడ్ల దుస్థితి మాత్రం మారలేదని, అభివృద్ధికి ఏ మాత్రం ఈ ప్రాంతం నోచుకోలేదని, రానున్న రోజుల్లో ఈ ప్రాంత సమస్యలను జిల్లా స్థాయి అధికారులకు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ వినతి పత్రాలు రూపంలో సమస్యను తెలియజేసిన తర్వాత కూడా పరిష్కారం కాకపోతే ప్రజలందరినీ ఏకం చేసి ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు, మడగలం ప్రసాద్, చాపల సుబ్బరాయుడు, లక్ష్మీదేవి, విజయ్ కుమార్, చోటాపీర్, పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమానికి కోటి సంతకాల సేకరణ



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వైద్య కళాశాల ప్రైవేటీకరణతో పేద మధ్య తరగతి విద్యార్థులు వైద్య విద్యను అందే అవకాశం కోల్పోతారని వైకాపా పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైకాపా అధినేత మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల మున్సిపాలిటీ 1 వ వార్డ్ జయమ్మ కాలనీ లో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని వైయస్సార్సీపి పులివెందుల నియోజకవర్గ యూత్ కన్వీనర్ రామ్ లక్ష్మణ్ రెడ్డి మరియు మైనార్టీ నాయకులు ఫక్రుద్దీన్ ల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా 1 వార్డ్ జయమ్మ కాలనీ ప్రజలతో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే జరిగే నష్టాల గురించి వివరించి వారితో స్వచ్ఛందంగా సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం 17 మెడికల్ కాలేజీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 5 మెడికల్ కాలేజీలు పూర్తి చేసి అందు బాటు లోకి తీసుకురావడం జరిగిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వ పాలనలో మిగతా మెడికల్ కాలేజీలు నిర్మాణం పూర్తి చేయకుండా వాటిని ప్రైవేటీకరణ చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వైసిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సుబ్బయ్య, షరీఫ్ ,రఫీ,మహిళా నాయకురాలు లక్ష్మీ దేవి,గురమ్మా, పాల్గొన్నారు.

# రూపరాంపేట, మొండివాడలో డివైఎఫ్ఐ, కెవిపిఎస్ పర్యటన

## మొండివాడలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**గద్వాల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు పరిధిలోని రూపరంపేట ,మొండివాడలో డివైఎఫ్ఐ, కెవిపిఎస్ పట్టణ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం పర్యటించడం జరిగింది. స్థానిక ప్రజలు పర్యటన బృందానికి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య లు మాట్లాడుతూ రూపరంపేట, మొండివాడలో నివాసం ఉన్న దాదాపు 40 కుటుంబాలు 60 సంవత్సరాల నుండి అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని, ఇంటి పన్ను, నీటి పన్ను ,కరెంటు బిల్లులు చెల్లిస్తున్న వారి సమస్యలు పరిష్కరించే నాథుడు లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 20 కుటుంబాలు పైబడి ఇల్లులు చిన్నపాటి వర్షానికి కారుతున్నాయని, వానాకాలం వస్తే వారు అనేక ఇబ్బందులు పడుతున్నామని బృందం దృష్టికి తీసుకురావడం జరిగింది. ఓట్ల కోసం రాజకీయ నాయకులు మా కాలనీలో కొచ్చి ఓట్లు వేయమని అడిగి మాకు ఓట్లు వేస్తే మీ ఇండ్లకి పట్టాలు ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి మా చేత ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత ఇటువైపు చూసే నాథుడే లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము దాదాపు 60 సంవత్సరాలు పైబడి ఇక్కడే నివాసమున్న అనేక తపాలుగా ఎమ్మార్వోలకు, ఆర్డిఓ లకు మాకు పక్కా బిల్డింగులు పట్టాలు



ఇవ్వాలని అర్జీలు పెట్టుకున్న ఇంతవరకు ఒక పట్టాగానే ఒక బిల్డింగ్ గాని ఇచ్చినటువంటి పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి మా ఇండ్లకు ఇంటి పట్టాలతో పాటు పక్క గృహాలు కూడా మంజూరు చేయించాలని మేము అధికారులను కోరుచున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టాల మంజూరు చేయకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పేద ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేపడుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు కె.బాబు,కె.శివ, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష- కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, పట్టణ ఉపాధ్యక్షులు యువరాజ్, సురేష్, సహాయ కార్యదర్శి సుధాకర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధిలోని అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీవ్యవస్థ ను ప్రక్షాళన చెయ్యాలి

### డ్రైనేజీ వ్యవస్థ ను సంబంధించిన మ్యాప్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

### డ్రైనేజీ వ్యవస్థ గురించి వివరించిన ఆర్డీవో ,మున్సిపల్ కమిషనర్





**బద్వేల్ మేజర్‌న్యూస్ :** మొందా తుఫాన్ ప్రభావితంవల్ల బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని కుంటలు చెరువులు వర్షపు నీరు ఎక్కువ చేరుకోవడంతో ఏమైనా వాటిల్లుతుందేమోఅని పరిశీలనలో భాగంగా బుధవారం బద్వేల్ పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న విషయాన్ని పత్రికలలో వచ్చిన కథనాలకు స్పందించి పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థ వల్ల ఇబ్బందుల గురించి బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిని అడిగా బద్వేల్ పట్టణంలో వర్షం కురిసిన డ్రైనేజీ వాటర్ ఎలా వెళ్లాలో మ్యాపు ద్వారా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కిఅధికారులు వివరించారు. పట్టణంలో గత కొద్ది సంవత్సరాల నుంచి చినుకుపడింది అంటే రోడ్లపై మోకాలలోతు మురికి నీరు రోడ్లపై ప్రవహిస్తు నిల్వ ఉండడంతోప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని జిల్లా కలెక్టర్ తెలపగా స్పందించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వెంటనేసంబంధిత రెవిన్యూ మున్సిపల్ అధికారులతో డ్రైనేజీ వ్యవస్థ వలన ప్రజలు ఇబ్బందులు గురికాకుండా చూడాలని ఆయన ఆదేశించారు. గతంలో నేషనల్ హైవే సిబ్బంది డ్రైనేజీ కాలువలను చిన్నవిగా నిర్మించడం పట్ల మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ వర్షం పడిన పైనుంచి వచ్చిన మురికి నీరు అంతా మైదుకూరు రోడ్డు లోని స్టేట్ బ్యాంకు సమీపంలో నుండి కల్వర్టు ద్వారా చెన్నంపల్లి చెరువుకు వెళ్లేందుకు కాలువలు అస్తవ్యస్తంగా ఉండడంతో మురికి నీరు అంతారోడ్లపై మోకాళ్ళ లోతులో ప్రధాన రోడ్లపై నిలిచి ఉండడంతో ఆటుపాదాచారులు వాహనదారులు ఆ రోడ్డున యానించాలంటే నరకయాతనంగా ఉందని పత్రికలలో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడంతో వెంటనే ప్రధాన రహదారి వెంబడి మురికి నీరు నిల్వ ఉండకూడదని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం తో రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ త క్షణమే హైవే అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి వెంటనే హైవే పరిధిలో ఉన్న ప్రధాన కాలువలు వెంటనే వెడల్పు చేయాలని హైవే సిబ్బందికి తెలపగా వెంటనే హైవే సిబ్బంది ఆర్డిఓ చంద్రమోహన్ బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తన సిబ్బందితో చర్యలు చేపట్టి మైదుకూరులోని స్టేట్ బ్యాంక్ సమీపంలో ఉన్న ప్రధాన కాలువను వెడల్పు చేయడంతో ప్రధాన రహదారి వెంబడి మురికి నీరు నిల్వ ఉండకుండేలా ప్రధాన కాలవల నిర్మాణాలనుజెసిబిల ద్వారా తొలగించడ ముతో గత రెండు రోజులుగా కురుస్తున్న నేపథ్యంలో ప్రధాన రహదారుల వెంబడి వర్షపు నీరు నీరు నిల్వ లేకుండా రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా తీవ్రంగా కృషి చేశారు. గత రెండు రోజులుగా భారీగా వర్షాలు కురిసిన నేపథ్యంలో బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని వర్ష ప్రభావితం వల్ల బద్వేల్ నియోజకవర్గంలోని నష్టపోయిన బాధితులతో పాటు చెరువులను పరిశీలించేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో బద్వేల్ మున్సిపాలిటీ అధికారులు రెవెన్యూ సిబ్బంది డ్రైనేజీ వ్యవస్థ పనితీరుపై జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కి మ్యాప్ ద్వారా వివరించారు. అనంతరం ఆయన బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడా కూడా మురికి నీరు ప్రధాన రోడ్లపై నిర్వహించకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ బద్వేల్ గోపవరం మండల రెవెన్యూ అధికారులు ఉదయ భాస్కర్ రాజు త్రిభూ వన్ రెడ్డి. బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు

### వర్షపు నీటి సమస్యల ప్రాంతాల పరిశీలనలో

### టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** ప్రజలకు వర్షపు నీటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్విత పరిష్కారం తీసుకుంటామని టిడిపి రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తుఫాన్ కారణంగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి అప్సరా సర్కిల్, బుగ్గ వంక ప్రాంతంలోని షామీరియా బుజ్జి, జువైనల్ హోమ్ సమీప ప్రాంతాల్లో వర్షపు నీటి ప్రవాహ పరిస్థితిని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల సమయంలో మీరు నిలువ లేకుండా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేసే పనులు వేగంగా కొనసాగుతాయని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల వల్ల నీటి నిల్వలు తొలగి, ప్రజలకు ఇబ్బందులు తొలగేల అధికారులతో చర్చించారు. అనంతరం పనులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న మునిసిపల్ అధికారులను, సిబ్బందిని శ్రీనివాసరెడ్డి అభినందించి, కాలువాలతో సన్మానించారు. ఈ పరిశీలనలో స్థానిక డివిజన్ ఇన్చార్జిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల కింది గ్రామస్థులు అప్రమత్తంగా వుండండి: అప్పర్ సగిలేరు నీటి సంఘం అధ్యక్షులు కొత్తపల్లి చిన్నరంగారెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** తుఫానుతో సగిలేరు ఉగ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షులు కొత్తపల్లి చిన్నరంగారెడ్డి రితిష్ రెడ్డి యువసేన నాయకుడు గోడే వినోద్ కుమార్ రెడ్డి పిడుగుపల్లె , అక్కసిద్ధపల్లె , పెండ్లిమర్రి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులు నిండి అలుగులు పొర్లుతూ చెరువుల కట్టలను ముంచేత్తో దిశగా వరదనీరు వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎగువ సగిలేరు నీటి సంఘం అధ్యక్షులు కొత్తపల్లి చిన్నరంగారెడ్డి సూచించారు. చెరువులకు మరమ్మతులు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలుగుగంగ అధికారులను ఆయన కోరారు. బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారి సహకారంతో త్వరలో చెరువులకు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగు పల్లె చెరువు టి సి కృష్ణారెడ్డి, రితీష్ రెడ్డి యువసేన నాయకులు గోడి వినోద్ రెడ్డి, తుపాకుల నాగయ్య, నాగార్జున, గుడిమే వెంగయ్య పాల్గొన్నారు.

# గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయండి డాక్టర్ శైలజ



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలస పాడు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎగువ సగిలేరు చెక్ డ్యాం సందర్శించి ఈ సగిలేరు నీటి పరివాహ ప్రాంత లైనా సింగరాయపల్లి, రాజుపాలెం, బ్రహ్మా న పల్లి తదితర గ్రామాల ప్రజలు మెంత తుఫాన్ ప్రభావము తగ్గినప్పటికీ దీని ప్రభావం నీరు గ్రామాలలో నిలిచి అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఏఎన్ఎం లు ఆశ లు అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే సచివాలయం సర్పంచ్, కార్యదర్శితో సహకారం తో కలసి పరిసరాలు పరిశు ద్య చర్యలు తీసుకోవాలని బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని, నిల్వ ఉన్న నీటి గుంతల లో అబేట్ చెల్లించాలని అలాగే అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్ లలో ఎం ఎల్ హెచ్ పి లు మెడికల్ క్యాంప్ నిర్వ హించాలని జ్వరాలు వస్తె వెంటనే పరీక్షలు చేసి మందులు ఇవ్వాలని అవసరం అయితే పీహెచ్ కి పంపాలని తెలియజేశారు.ప్రజలు కూడా సహకరించాలని కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఈ పరివాహ ప్రాంతాలలో విరేచనాలు గురి అయ్యే అవకాశం ఉన్నందున వెంటనే మా మీ పంచాయతీ లో ఉండే క్లినిక్ సంద రించాలని వారు డాక్టర్. శైలజ తెలిపారు. ఈ కార్య క్రమంలో సిహెచ్ఓ వెంకట సుబ్బమ్మ,హెల్త్ అసిస్టెంట్ రామ తీర్థం,ఎం ల్ హెచ్ పి హేమ, ఏఎన్ఎం షాహిన్, ఆశ సుమతి పాల్గొన్నారు

## కోటి సంతకాల ప్రజా ఉద్యమం మొదలైంది

### మండల వైసీపీ కన్వీనర్ రమణారెడ్డి




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం గొందిపల్లె పంచాయతీ లో బుధవారం మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వై. ఎస్ఆర్సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం మొదలైంది. గొందిపల్లె లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వాసు రెడ్డి వైఎస్ఆర్సిపి మండల కన్వీ నర్ రమణారెడ్డి ల ఆధ్వర్యంలో ఘనంగా కోటి సంతకాల కార్యక్రమం మొద లైందని పేర్కొన్నారు. పరిశీలకుడు రామాంజనేయులు రెడ్డి ముఖ్య అతిథిగా సర్పంచ్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి గ్రామ ప్రజలు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

# కీచక ఉపాధ్యాయునిపై చర్యలకు జాప్యమెందుకు?

### -డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండలం కందిమల్లా యపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయునిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ ప్రశ్నించారు. బుధవారం వారు డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూబ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని కందిమల్లాయపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ మూర్తి విద్యార్థినిల అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన వెలుగుచూసి ఐదు రోజులు గడిచిన ప్రధానో పాధ్యాయుడు రాధాకృష్ణ మూర్తిపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన తీవ్రమైన ఆరోపణలు వచ్చిన విద్యాశాఖ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అభం శుభం తెలియని చిన్నారుల పట్ల అత్యంత దారుణంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడికి విద్యాశాఖ కొమ్ముకాయడం వెనుక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

# అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయండి

### నీతి ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ సిద్ధార్థ జైన్

### ఆకాంక్షిత జిల్లాలు, మండలాల కార్యక్రమాల పై సమీక్ష సమావేశంలో




**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ఆకాంక్షిత జిల్లాల ప్రగతిలో వైయస్సార్ కడప జిల్లా మరింత పురోగతి సాధించేందుకు సమిష్టి కృషితో ముందుకు వెళ్లాలని నీతి ఆయోగ్ సెక్రెటరీ జాయింట్ సెక్రెటరీ మరియు ఆకాంక్షిత జిల్లా ప్రాబరి అధికారి సిద్ధార్థ జైన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని బోర్డ్ రూమ్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తో కలిసి వై ఎస్ ఆర్ కడప ఆకాంక్షిత జిల్లా మరియు ఆకాంక్షిత బ్లాక్ ప్రోగ్రాం ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ.. 2025 మార్చి నాటికి 73.6 స్కోరు సాధించి టాప్ 5 జిల్లాలలో వైయస్సార్ కడప జిల్లా నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి గారిని అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యము, పౌష్టికాహారము, విద్యా, వ్యవసాయం మరియు నీటి వనరులు, ఆర్థిక స్వాలంబన, నైపుణ్యాభివృద్ధి,కనీస మౌలిక సదుపాయాలు విభాగాలలో సంబంధిత అధికారులు వినూత్నంగా ఆలోచించి వాటి తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రతి అధికారి వారి అనుభవంతో వినూత్న పద్ధతులతో శాఖల ప్రగతికి పని చేయాలన్నారు. ఉదాహరణకు విద్యారంగానికి సంబంధించి కడప జిల్లాలో అమలవుతున్న స్మార్ట్ కిచెన్ విధానం అద్భుతంగా ఉందని అలాగే ప్రతి విభాగంలోనూ వినూత్న ఆలోచనలతో ప్రగతి సాధన దిశగా పని చేయాలన్నారు.వైద్యానికి సంబంధించి గర్భవతులలో రక్తహీనత నివారణకు తీసుకోవలసిన చర్యలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. బరువు తక్కువ గల పిల్లల పెరుగుదలకు తల్లిదండ్రులకు తగు సూచనలు ఇవ్వడం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకునేలా సూచించాలన్నారు. పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలలో శుద్ధమైన తాగునీరు అందించాలన్నారు. నీటి వసతి తో కూడిన మరుగుదొడ్లు ఏర్పాటు ద్వారా సత్ఫలితాలు ఉంటాయన్నారు. భూగర్భ జలాల పెంపునకు జిల్లా నీటి యాజమాన్య సంస్థకు లక్ష్యాన్ని నిర్దేశించి లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి వివరిస్తూ జిల్లాలో సామాజిక స్థాయిని (అభివృద్ధి) ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మని,ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరానికి ఒకసారి 5 అంశాలకు సంబంధించి.. కీ పారామీటర్ ఇండికేట్ (కెపిఐ) పాయింట్ల ఆధారంగా ప్రగతిని లెక్కించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో భాగంగా జాయింట్ సెక్రెటరీని జిల్లా కలెక్టర్ సన్మానించి సత్కరించారు. ఈ సమావేశంలో సిపిఓ హాజరతయ్య, డీఈవో షంషుద్దీన్, డిఆర్‌డిఏ పిడి రాజ్యలక్ష్మి, హౌసింగ్ పిడి రాజా రత్నం, డి.ఎం,హెచ్.ఓ డా.నాగరాజు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కలసపాడు మండలంలో త్రాగునీరు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టిని సారించాలి

### జిల్లా పరిషత్ సీఈఓ ఓబులమ్మ



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలో తాగునీటి సమస్య, పారిశుధ్యం పై మండల స్థాయి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ తెలిపారు. బుధవారం ఆమె బద్వేల్ డివిజన్లో మెంత తుఫాన్ వచ్చిన నేపథ్యంలో తాలూకాలోని పలు మండలాలను ఆకస్మికంగా సందర్శించారు. అందులో భాగంగా కలసపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ఆమె మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్యంగా తాసిల్దార్ మధురవాణితో చెరువుల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలో 13 గ్రామాలలో 15 చెరువులు ఉన్నాయని, వాటిలో చింతలపల్లె చెరువు గండి పడిందని దానికి వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామన్నారు. అలాగే చెరువులన్నీ పూర్తి స్థాయిలో నిండాయని అన్నారు. అనంతరం మండలంలో త్రాగునీరు, పారిశుద్ధ్యం పై ఎంపీడీవోతో చర్చించారు. మండల అభివృద్ధి అధికారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం అయితే లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీలోని హృదయపేట ఎస్సీ కాలనీలో పైపులైన్ పెద్ద లీకేజీ ఏర్పడిందనీ అన్నారు. అలాగే స్మశానం వద్దకు వెళ్లేందుకు ఇరువైపులా కంపచెట్లు ఉన్నాయని వాటిని తక్షణమే తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శేషయ్య తాసిల్దార్ మధురవాణి, ఎంపీడీవో మహబూబ్ భీ, డిప్యూటీ ఎంపీడీవో మురళీమోహన్, ఏవో సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్‌తో.... కుందూకుభారీగా వరద నీరు

### అడ్డగించిన మడువంక - వర్షపు నీటితో రైతుకు కష్టాలు



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** విస్తారంగా కురిసిన మొంథా తుఫాన్ తాకిడికి బుధవారం కుందూనదికి భారీగా వరద నీరు వచ్చి చేరింది. జిల్లా సరి హద్దులోని రాజోలి ఆనకట్ట నుండి కుందూనదిలోకి సాయంత్రం 30291 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు నంద్యాల జిల్లా ఆ పైతట్టు ప్రాంతాలలో కురిసిన వర్షాలకు కుందూలో వరద ప్రవాహం ఎక్కువైంది తుఫాన్ ప్రభావం తగ్గిపోవడంతో వర్షాలు కురవలేదు ఇప్పటికే ఈ వరద నీటితో నది పరివాహకం వెంబడి సాగైనా లోతట్టు పంట పొలాలు నీట మునిగాయి పుణ్యక్షేత్రమైన వెల్లాల సమీపంలోని కుందూ నదిపై నిర్మించిన పాత వంతెన వరద నీటితో మునిగిపోయింది కొత్త వంతెన పై రాకపోకలు జరిగాయి వరద నీటికితోడు వక్కిలేరు ప్రవాహం ఉండడంతో కుందూ నది ఇరువైపులా కట్టలకు మించి ప్రవాహం కనిపిస్తోంది మండలంలో ముడువంక ఉధృతంగా ప్రవహించింది ఉదయం రాకపోకలు నిలిచిపోయాయి ఆ తర్వాత ప్రొద్దుటూరు-ఆళ్లగడ్డ ప్రాంతాలకు ఆర్టిసి బస్సులు తిరిగాయి ఇదివరకే కురి సిన వర్షాలకు తోడుతుఫాన్ తాకిడికి సాగైనా పంటలకు ఎక్కువగా నష్టం వాటిల్లనుంది మినుము పంట దెబ్బతినే అవకాశాలు కనిపిస్తున్నాయి ఇప్పటికే లోతట్టు పొలాలు నీట మునిగాయి భూమిలో నీటి శాతం ఎక్కువగా ఉండడంతో పంట పసుపు రంగులోకి మారుతోంది,కంది పత్తి పంటల తోపా టు కుందూ పరివాహకం చాపాడు కెసికెనాల్ పరిధిలో విస్తారంగా సాగైనా వరి పంటకు సుంకు కారిపోయి దెబ్బతినే అవకాశాలు కనిపిస్తున్నాయి వర్షం తాటికి వరి కర్రలు కింద పడిపోయాయి రబీలో ఇప్పటికే వేల ఎకరాల్లో సాగు కావలసిన శనగ పంటగా సాగుకు మరింత ఆలస్యం కానుంది

## మొంథా తుఫాన్ ప్రభావితంవల్ల నిండుకుండలా మారిన పెద్ద చెరువు.

### పెద్ద చెరువును పరిశీలించిన కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం సాయంత్రం బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లె పంచాయతీ పరిధిలో.. రోడ్లపైకి ప్రవహిస్తున్న డ్రైనేజీ కాలువ నిర్మాణ పనుల కార్యాచరణ కోసం.. డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చేరుకూరి. మొంథా తుఫాన్ ప్రభావితంవల్ల నిండుకుండలా మారినలక్ష్మీపాలెం పరిధిలోని పెద్ద చెరువును కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ గురువారం పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులను పేద్దచెరువు. చెరువు, విస్తీర్ణం, ఆయకట్టు విస్తీర్ణం, నీటి వాడకం తదితర అంశాలను.. నీటి సంఘం సభ్యులు, ఇరిగేషన్ అధికారులతో సంభాషించారు.చాలా సంవత్సరాల తర్వాత పూర్తిస్థాయిలో బద్వేలు పెద్ద చెరువుకు నీరు వచ్చి చేరడంతో.. నీటిని వృధా కాకుండా బాధ్యత తోకాపాడుకోవడంతో పాటు, నీటిని సద్వినియోగం చేసుకోవడంపై ఇరిగేషన్ అధికారులకు సూచనలిచ్చిన జిల్లా కలెక్టర్.ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ తోపాటు హాజరైన బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, బద్వేలు, గోపవరం తహాశీల్దార్లు ఉదయ్ భాస్కర్, త్రిభువన్ రెడ్డి, బద్వేలు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, నీటి సంఘం చైర్మన్ సురేంద్ర, వైస్ చైర్మన్ వెంకట సుబ్బారెడ్డి, ఇరిగేషన్ డిఈ వేణుగోపాల్ రెడ్డి రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** గంజాయి, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప నగరం తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో బుధవారం పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యాధునిక డ్రోన్ కెమెరాల సాయంతో నిఘా ఉంచేలా చర్యలు చేపట్టారు. కడప తాలూకా సి.ఐ టి.రెడ్డెప్ప ఆధ్వర్యంలో ఎస్.ఐ తులసి నాగప్రసాద్ ఆయా ప్రాంతాలను జల్లెడ పట్టారు. అనుమానస్పదంగా సంచరించే వారిపై నిఘా ఉంచడంతో పాటు గంజాయిని సేవించే వారిని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతం, వినాయక నగర్, తారకరామా నగర్, రవీంద్రనగర్, మురాదియా నగర్, ఏ.ఎస్.ఆర్ నగర్ పరిసరాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానాస్పదంగా సంచరించే వారిని గుర్తించే చర్యలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులను క్షుణ్ణంగా విచారిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ సిబ్బంది, పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలలో వాటర్ ట్యాంకులు పరిశుభ్రం

### ఎంపీడీవో రాధాకృష్ణ వేణి



ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని వాటర్ ట్యాంకులను క్లీన్ చేయించడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో రాధాకృష్ణ వేణి తెలిపారు. అలాగే క్లోరినేషన్ చేయించి ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించే చర్యలను చేపట్టినట్లు వివరించారు. పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా నీటి ట్యాంకులను శుభ్రపరచి క్లోరినేషన్ చేయడం జరిగిందని తెలిపారు.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం, తొండూరు, చక్రాయపేట, వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# వై. వి. యూలో టస్సర్ సిల్క్ పట్టు పురుగులు ప్రత్యక్షం..

## జీవ వైవిధ్యానికి వై.వి.యూ ప్రతీక..

**పెండ్లిమర్రి, వై.వి.యూ... మేజర్‌న్యూస్ :** జీవ వైవిధ్యానికి వై.వి.యూ.. ప్రతీకగా నిలుస్తోందని చెప్పటానికి జార?ండ్ రాష్ట్రంలో కనిపించే టస్సర్ సిల్క్ పట్టు పురుగులు వై వి యూ లో ప్రత్యక్ష మవటమే ఒక ఉదాహరణ.జీవజాతుల నివాసం, ఎదుగుదల సానుకూల ప్రక్రియల ద్వారా జరుగుతుందని నిరూపించడానికి వైవియు క్యాంపస్ చక్కటి ఉదాహరణగా వైవీయూ కు సంబంధించిన పరిశోధకులు చెబుతున్నారు. నల్లమల, లంక మల అడవుల లో పెరిగే వృక్ష జాతులను సేకరించి క్యాంపస్ లో పెంచుతున్న విషయం మనకందరికీ తెలిసిందే. ఇందులో భాగంగానే టెర్మినాలియా ఎలిపికా, టెర్మినాలియా అర్జునా వంటి పెద్ద వృక్ష జాతులు మనకు క్యాంపస్ లో ఉన్నాయి. ప్రధానంగా టెర్మినాలియా జాతుల చెట్ల మీద టస్సర్ సిల్క్ పట్టు పురుగులు (ఆంథిరా మిల్లిగా)జీవిస్తాయి. ఇవి ఎక్కువగా జార?ండ్ రాష్ట్రంలోని అడవులలో కనిపిస్తాయి. ఈ టస్సర్ సిల్క్ పట్టు పురుగులను, పర్యావరణ శాఖ విద్యార్థులు. ఫీల్ట్ వర్క్ లో భాగంగా సేకరించారు. ఈ పురుగులు 5-10 రోజులు మాత్రమే కనపిస్తాయి. ఇవి 300-500 గ్రుడ్లును పెట్టి అంతరించి పోతాయని, ఆ తరువాత . గుడ్ల నుంచి లార్వా,, ప్యూప, కక్కూన్ దశలు ఉంటాయని, ఈ కక్కూన్ దశలో



వాటిని సేకరించి టస్సర్ సిల్క్ ను తయారు చేస్తారని పర్యావరణ శాఖ విద్యార్థులు అనిల్, సుమయిన యాస్మిన్ తెలిపారు.అడవులతో కనిపించే టెర్మినాలియ వృక్షాలు వైవియు కాంపస్ లో ఉండటం వల్ల వాటిపై టస్సర్ సిల్క్ పట్టు పురుగులు కనిపించాయని వారు వెల్లడించారు.

# సార్.. మాకు రోడ్లు వేయించండి

## వర్షం వస్తే నీటి ఊటలతో వీధులన్నీ రోత రోత.

## పోరుమామిళ్ల చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్.



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** మొంథా తుపానుదాటికి నష్ట పోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని కడపజిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు. కడపజిల్లా పోరుమామిళ్లలో బుధవారం కలెక్టర్ పర్యట ించారు. పోరుమామిళ్లమండలం దమ్మనపల్లి వద్ద ఉన్న పోరుమామిళ్ల పెద్ద చెరువును ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం పెద్ద చెరువు చరిత్ర పై ఆరాతీశారు.చెరువు కట్ట పైఉన్న ముళ్ళపొదలు, తూముల గురించి నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసు కున్నారు. పోరుమామిళ్ల పెద్ద చెరువు కట్టపై దట్టంగా పెరిగిన ముళ్ళపొదలను తొలగించాలని,దీని ద్వారా కట్టపటిష్టంగా ఉంటుందన్నారు.అదేవిదంగా పంటపొలాలకు సాగునీరుఅందించేతూములకు షట్టర్లు మరమ్మతులు చేయించి రైతులకు సకాలంలో సాగు నీళ్లు అందించేందుకు దోహదప డాలన్నారు. కట్టపైరోడ్డుఏర్పాటుచేయాలని అందుకు కావాల్సిన ఎస్టీమేషన్ తయారుచేసి పంపాలన్నారు.గతంలో ఇక్కడి కి వచ్చే తారురోడ్డు కు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 80లక్షలతో ఎస్టీమేషన్ వేసి చేశారని,ఆరోడ్డుకు ఇరువైపుల పెంచి కోటి 60 లక్షలతో ఎస్టీమేషన్ పంపించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మాకు రోడ్లు వేయించండి దమ్మనపల్లి నుండి పోరుమామిళ్ల కు వచ్చే ప్రధాన రహదారి మోకాటి లోతు గుంతలు ఏర్పడి నడిచేందుకు వీలులేని విదంగా పూర్తిగా దెబ్బతినడం వలన ఇబ్బం దులు పడుతున్నామని,కొత్త రోడ్డు వేసి పుణ్యం కట్టుమని మహిళలుకలెక్టర్ వాహనానికి అడ్డంగా నిలబడి విన్నవించారు. దీంతో ఆయన కొత్తరోడ్డు ఏర్పాటుకు నిధులు ఇస్తామని అందుకు కావాల్సిన ఎస్టీమేషన్ పంపమని అధికారుల ను ఆదేశించారు. వర్షం వస్తే ఊటలే..ఊటలే..!వర్షం వస్తే దమ్మనపల్లి హరిజనవాడ లో వర్షం వస్తే పైభాగంలో ఉన్న కొండంతా ఊటెక్కి వీధులన్నీటిలో ప్రవాహం లా పారుతుండంతో పాచిపట్టి ప్రమాదకరంగా ఉండటంతో అజాగ్రత్తగా నడిస్తే క్రిందపడి కాళ్ళు చేతులు విరగిట్టుకోవాల్సిన పరిస్థితులు నెలకొ న్నాయని,తమరు చూడాలని దళితులు కోరడంతో కలెక్టర్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. నీళ్లు క్రిందకు రాకుండా ఉండేందుకు స్టోంచింగ్ కొట్టేందుకు కావాల్సిన ఎస్టీమేషన్ లు పంపమని అధికారులను ఆదేశిం చారు. పంట నష్టం క్రింద రైతులను నమోదు చేయండి పోరుమామిళ్ల పెద్దచెరువు ను పరిశీలించి తిరుగు ప్రయాణంలో దమ్మనపల్లి దగ్గర రోడ్డుపై ఆరబెట్టినా వడ్లను చూసి ఆగి రైతులతో మాట్లాడారు.తుపాను దాటికి వరిపంట అంత నేలపాలైందని అరకొరగా తడిసిన వడ్లు కోసుకుని రోడ్డుపై ఆరబెట్టినామని, దళారులుఇష్టమొచ్చినట్లు అడుగుతున్నారన్నారు. గిట్టుబాటుధర కల్పించాలని కోరారు.అందుకు కలెక్టర్ ఈక్రాప్ నమోదు కాకపోయినా తుపాను కు నష్టపోయిన ప్రతి రైతును నమోదు చేసి ప్రభుత్వానికి పంపాలని,వారికి నష్టపరిహారం ఇప్పిస్తామన్నారు. ఎవరుఅధైర్యపడొద్దన్నారు.పోరుమామిళ్ల సబ్ కలెక్టర్ కార్యాలయం కు వచ్చిన కలెక్టర్ కు ప్రజలు వివిధ సమస్యలు పై ఇచ్చిన అర్జీలను స్వీకరించారు అందరికిన్యాయం చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమం లో బద్వేలు ఆర్డీఓ చంద్రమోహన్, మండల స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వర రెడ్డి,తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్సై కొండారెడ్డి, నీటిసంఘం అధ్యక్షుడు వెంకట య్య,నీటిపారుదల శాఖ ఇంజినీరింగ్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# క్లోరినేషన్ చేసిన నీటినే ప్రజలకు అందివ్వాలి

## డిఇఇ కిరణ్ బాబు



**ముద్దనూరు మేజర్‌న్యూస్ :** మొంత తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు ఎక్కడ ఎలాంటి నీటి కాలుష్యం జరగకుండా ఉండేందుకు, నీటి ట్యాంకులను శుభ్రం చేసి, క్లోరినేషన్ చేసిన నీటి మాత్రమే ప్రజలకు అందివాలని జమ్మలమడుగు డిఇఇ కిరణ్ బాబు తెలిపారు. బుధవారం ఆయన ముద్దనూరు మండలంలోని నల్లబెల్లి గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంత తుఫాన్ ప్రభావం కారణంగా కురిసిన వర్షాలకు ఎక్కడైనా నీటి కాలుష్యం జరగకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని ప్రతి ఓ హెచ్ ఎస్ ఆర్, జి ఎల్ ఎస్ ఆర్, నీటి ట్యాంకులను శుభ్రపరచాలన్నారు. అలా శుద్ధి చేసిన తర్వాత నీటిని క్లోరినేషన్ చేయాలని తెలిపారు. కేవలం క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే ప్రజలకు అందించాలన్నారు. పైప్ లైన్ లీకేజీ లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు స్పం దించి పరిశుభ్రత చర్యలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో రాధాకృష్ణ వేణి, ముద్దనూరు ఆర్డబ్ల్యూఎస్, ఏఈ హరీష్ లు పాల్గొని పరిశుభ్రత చర్యల పైన సలహాలు, సూచనలను అందివ్వడం జరిగింది.

# అమిత్ షా జాయింట్ సెక్రటరీకి మంచూరు ఘన సన్మానం

**అట్లూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర హెూంశాఖ, సహకార శాఖ మంత్రి అమిత్ షా జాయింట్ సెక్రటరీ సిద్ధార్థ్ జైన్ ఐఏఎస్ బుధవారం కడప డీసీసి బ్యాంక్ చైర్మన్ మం చూరు సూర్యనారాయణ రెడ్డి ని తన ఛాంబర్ లో మర్యాద పూర్వ కంగా కలిశారు ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి సిద్ధార్థ్ జైన్ ఐఏఎస్ ను పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు అనంతరం మం చూరు సూర్యనారాయణ రెడ్డి ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు



# లింగారెడ్డి పల్లె గ్రామ అభివృద్ధి నా లక్ష్యం: జయరామిరెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లె గ్రామం స్మశానం నుండి హృదయపేట ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు విపరీతంగా ఉన్నాయి. విషయం తెలుసుకున్న స్థానిక టిడిపి నాయకుడు బసిరెడ్డి జయరామిరెడ్డి ఆయన సొంత నిధులతో రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంపచెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు తీసుకువెళ్తానని ఆయన అన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

# ప్రజా ఆగ్రహం ఉప్పొంగుతోంది

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై విస్తృతంగా కోటి సంతకాల సేకరణ



**పులివెందుల రురల్ మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత ఉధృతమవుతోంది. ఈ నేపథ్యంలో వైకాపా కడప జిల్లా ఉపాధ్యక్షులు డి వి శశికాంత్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ మాజీ వేరు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకిరెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని సైదాపురం గ్రామంలో బుధవారం "కోటి సంతకాల సేకరణ" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జగనన్న పాలనలో ప్రతి సామా న్యుడికి అందుబాటులోకి వచ్చిన వైద్య విద్యను ప్రస్తుత ప్రభుత్వం కక్షతో ప్రైవేటీకరించడం ప్రజాహితానికి విరుద్ధం" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని దెబ్బతీసే ఇలాంటి నిర్ణయాలను వెనక్కి తీసుకో వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు నాగేశ్వర్ రెడ్డి,అమరేశ్వర్ రెడ్డి,మండలం లోని సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 10 న అధికారికంగా బ్రౌన్ జన్మదినం

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** తెలుగు సాహిత్యనికి వన్నె తెచ్చి తొలి తెలుగు నిఘంటువును రూపొందించిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ జన్మదినోత్సవాన్ని నవంబర్ 10 న అధికారికంగా నిర్వహించాలని పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వినతి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వం బ్రౌన్ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు జిఓ విడుదల చేసింది. తెలుగు సాహిత్యభివృద్ధికి విశేష కృషి చేసిన బ్రౌన్ ఆంగ్లయుడు బ్రౌన్ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు జిఓ విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ కు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు బాష కు, సాహిత్యానికి ఎనలేని కీర్తి తెచ్చిన బ్రౌన్ సేవలను భావితరాలకు తెలియజేప్పెందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కొనియాడారు.

# కొత్త బ్రాడ్ గేజ్ రైల్వే మార్గంపై నిర్లక్ష్యం ఎందుకు?

### సిఎం చంద్రబాబుకు సూటి ప్రశ్న
### గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరు
### మాజీ రాజ్యసభ సభ్యుడు డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాయలసీమ సమగ్రాభివృద్ధికి తోడ్పడే కడప, రాయచోటి, మదనపల్లి, బెంగళూరు నూతన రైల్వే బ్రాడ్ గేజ్ మార్గంపై నిర్లక్ష్యం ఎందుకు? అని మాజీ రాజ్యసభ సభ్యుడు డా.ఎన్.తులసిరెడ్డి, సిఎం చంద్రబాబుని సూటిగా ప్రశ్నించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెండింగ్ రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై సిఎం చంద్రబాబు సమీక్షించారన్నారు. నడికుడి, కాళహస్తి, గుంటూరు, గుంతకల్లు, రాయదుర్గం, తుంకూర్, గుణదల, ముస్తాబాద్ బైపాస్ తదితర రైల్వే ప్రాజెక్టులపై సమీక్షా చేశారని, వీటికీ సంబంధించి రాష్ట్ర వాటా కింద నిధులకు ఇబ్బంది లేదన్నారన్నారు. అలాగే శ్రీకాళహస్తి రైల్వేలైన్ కీ రూ. 27 కోట్లు విడుదల చేయాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించిన విషయాన్ని తెలియజేశారు. అయితే కడప, రాయచోటి, మదనపల్లి, బెంగళూరు రైల్వే మార్గంపై సమీక్ష జరగక పోవడం శోచనీయం అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 2008-09లో రూ. 3038 కోట్ల అంచనాతో 225 కి.మీ. పొడవుతో నూతన బ్రాడ్ గేజ్ రైల్వే మార్గాన్ని మంజూరు చేసిందన్నారు. దీనికి సంబంధించి 50 శాతం కేంద్రం, 50 శాతం రాష్ట్రం భరించేలా మంజూరు కావడం జరిగిందన్నారు. అప్పటి రైల్వే మంత్రి మునియప్ప నిర్మాణ పనులకీ శంకుస్థాపన చేశారన్నారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం నాలుగు దశల్లో పూర్తి కావాలని, మొదటి దశ కింద కడప-పెండ్లిమర్రి వరకు పూర్తైందని, రూ.351 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర వాటా కింద రూ.132.39 కోట్లు విడుదల చేశారన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర వాటా ఇవ్వని కారణంగా ఆ పనులు ఆగిపోయినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా ఆ పనులు ప్రారంభం కాకపోవడం శోచనీయం అన్నారు. ఈ ప్రాజెక్ట్ పై సిఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే కాచిన నీటిని తాగాలి

### వాటర్ బాటిల్‌లో ఉన్న నీటిని పరీక్షలు చేయించిన సీఈవో



**కలసపాడు,మేజర్‌న్యూస్:** ప్రస్తుత సమాజంలో ప్రజల ఆరోగ్యంగా ఉండాలంటే కాచిన నీటిని త్రాగాలని జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ అన్నారు. బుధవారం కలసపాడు మండల కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో మినరల్ వాటర్ ను పరీక్షలు చేయించిన తరువాత ఆమే మాట్లాడుతూ ప్రస్తుతం భూగర్భ జలాల్లో కలుషితమైన నీరు ప్రజలు త్రాగకూడదు. అందుకు ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి సూక్ష్మ జీవులను నాశనం చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మనీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల క్యాషినో వ్యవహారంపై ఎమ్మెల్యే మాట్లాడరా..

### మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** టిడిపి నాయకుల క్యాషినో వ్యవహారంపై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడరా అని మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి ప్రశ్నించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఇటీవల ఓ టిడిపి కౌన్సిలర్, టిడిపి నాయకుడు ప్రొద్దుటూరు నుండి పలువురిని గోవాకు క్యాషినో కోసం తరలించారని, క్యాసినో అంటే క్యాష్ తీసుకొని లోపలికి రా.. ఉత్త చేతులతో బయటికి పో ..అనేలా వారికి దాదాపు 10 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని, మోసపోయిన వారు తమ వద్ద వచ్చి బాధపడ్డారని, ఆధారాలు కూడా తమ వద్ద ఉన్నాయని వివరించారు. మోసపోయిన వారి గురించి ప్రజలకు, పోలీసులకు తెలియాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రొద్దుటూరు  నుంచి గుంపులు గుంపులుగా జనాలని గోవా కు తీసుకెళ్లి క్యాసినో, గ్యాంబ్లింగ్ జరిపిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎస్పి స్పందించిన ఈ క్యాసినోపై ఉక్కుపాదం మోపాలని కోరారు.

# సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్యను ఘనంగా సత్కరించిన సునీల్ కుమార్

**కలసపాడు: మేజర్‌న్యూస్:** సిపిఐ నూతన రాష్ట్రకార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుదవారం కడప జిల్లాకు తొలిసారిగా విచ్చేసిన కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య ను కలసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసిన సిపిఐ కలసపాడు మండల కార్యదర్శి కామ్రేడ్ గుడిమే సునీల్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ ఈశ్వరయ్య  తొండూరు మండలం భద్రపల్లె గ్రామంలో పుట్టి సిపిఐ పార్టీలో విద్యార్థి దశ నుండి నేడు ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి  ఈ జిల్లా వాసిగా. ఈ జిల్లా ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి కడప జిల్లా ప్రజల సమస్యలపై స్పందిస్తూ ఉద్యమ స్ఫూర్తితో పేద బడుగు వర్గాల ప్రజలను ఆదుకుంటూ వారి అవసరాలను బట్టి ఎప్పటికప్పుడు స్పందించి పేదల సమస్యల పట్ల చక్కటి అవగాహన తో పాటు యువత ను,చైతన్య వంతులుగా తీర్చిన విధానం ఎంతో మంది పేదలకు సహాయంచేశారని ఆయన సేవలను కొనియాడారు. కడప జిల్లా కార్యదర్శిగా మూడు పర్యాయాలు జిల్లా సమగ్ర అభివృద్ధి సామాజిక న్యాయం కోసం పేదలకు ఇంటి స్థలాలు గృహాలు, రేషన్ కార్డులు, పెన్షన్, మౌలిక సదుపాయాలు వంటి వాటిపై అవగాహన తీసుకొని వచ్చి. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా. రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షునిగా ప్రజా సమస్యలపై సమరసిర పోరాటాలు నిర్వహించారని అన్నారు. సిపిఐ జాతీయ ప్రధాన



కార్యదర్శి డి. రాజా జాతీయ కార్యదర్శిలు నారాయణ. పాండే. కే రామకృష్ణ. నేతృత్వంలో జరిగిన సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో ఈశ్వరయ్యను సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కలసపాడు మండల నాయకులు. సగిలి. రాయప్ప. చిన్నప్ప. రమణారెడ్డి. మహాలక్ష్మమ్మ. సాయిదా. ఈశ్వరయ్య అభినందిస్తూ  శుభాకాంక్షలు తెలియజేశారు.

# లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

### శాసనసభలో ప్రస్తావించినా ఫలితం శూన్యం.
### తుప్పు పట్టిన వాహనాలను పరిశీలించిన సిపిఎం  కడప నగర ప్రతినిధి బృందం.





కడప సిటీ, మేజర్‌న్యూస్:  కడప నగరంలో లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా ఉన్న వాహనాలను సిపిఎం కడప నగర కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. బుధవారం 48వ డివిజన్ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మహిళా ప్రాంగణంలో లబ్ధిదారులకు ఇవ్వకుండా తుప్పు పట్టిన వాహనాలను సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం కడప నగర కార్యదర్శి ఎ.రామమోహన్ మాట్లాడుతూ కడప జిల్లాలో చెత్త సేకరణకు మినీ ట్రాక్టర్లు, గూడ్స్ ఆటోలు,పూడిక తీత యంత్రాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు అందించాల్సిన స్వయం ఉపాధి పథకాలు యూనిట్లు ఆరు సంవత్సరాలుగా వందలాది వాహనాలు తుప్పుపట్టి 25 కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేయలేదని నిరుద్యోగులకు మొండి చేయి చూపుతున్న అధికారులకు తప్పుపడుతున్న యంత్రాలు కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో మునిసిపల్ పరిధిలో క్లీనింగ్ కోసం 2018-19 ఎస్సీ ఆర్థిక సంస్థ నుండి కడప జిల్లాకు ఆటోలు, ట్రాక్టర్లు, క్లీనింగ్ మిషన్లు కోసం 25 కోట్లకు పైగా కొనుగోలు చేశారని,  లబ్ధిదారులకు ఇచ్చే సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండా పక్కన పెట్టారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో వాహనాలు తుప్పుపట్టాయని ఆయన తెలిపారు. ఈ అంశంపై ఇటీవల శాసనసభ సమావేశాల్లో ఎంఎల్ఏ మాట్లాడినా ఏమాత్రం ఫలితం లేదన్నారు. కళ్ళముందే కోట్ల రూపాయల విలువైన యంత్రాలు తుప్పుగా మారుతూ ఉంటే అధికారులకు ఏమాత్రం చలనం లేదని ఆయన ధ్వజమెత్తారు. వాహనాలను తుప్పు పట్టడానికి కారకులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులను కలుపుకొని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయాన్నీ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ పర్యటన కార్యక్రమంలో సిపిఎం నాయకులు దస్తగిరిరెడ్డి,  చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అవేర్నెస్ వీక్ అవగాహన

చెన్నూరు, మేజర్‌న్యూస్ : విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అవేర్నెస్ వీక్ 2025 సందర్భంగా చెన్నూరు మండల పరిధిలో అవగాహన కార్యక్రమం నేడు ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సభా భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు తెలిపారు. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుపుతున్న ఈ వారోత్సవం సందర్భంగా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ అధికారులు హాజరై విజిలెన్స్ పై అవగాహన కల్పించనున్నారు.మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఉదయం 11 గంటలకు హాజరు కావాలని ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు ఆదేశించారు.

## యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన పారిశుధ్య పనులు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలో ఇటీవల కురిసిన  భారీ వర్షాలకు అనేక ప్రాంతాల నుండి కొట్టుకొని వచ్చిన మురికి నీటినంతటిని తెలుగు గంగ కాలవలోకి మళ్లించుటకు ఆర్ అండ్ బి అధికారులు,  పంచాయతీ రాజ్ ఏ.ఈ, బాల పుల్లయ్య స్థానిక పంచాయతీ అధికారులు డిప్యూటీ ఎంపీడీవో మురలీమోహన్, సృజన , అందరు కలసి ఎంపీడీవో మహబూబ్బి ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన డోజర్ ని తెప్పించి పనులను చేపట్టి నీటిని నిలవ లేకుండా చేశారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మండలమంతా శానిటేషన్ చేయాలని పంచాయతీ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు. అనేక ప్రాంతాలలో పనులు చేపట్టినందుకు ఆమె హర్షం వ్యక్తం చేశారు .

## అక్కల్ రెడ్డిపల్లి చెరువును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

### వరద నీరుతో తెగిన చెరువు కట్ట



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సంతో వాగులు, వంకలు పొంగి పొరలి బీభత్సం సృష్టించాయి. బద్వేల్ నియోజకవర్గంలో మంగళవారం నాడు కురిసిన వర్షం దాటికి పోరుమామిళ్ల మండలంలోని అక్కల్ రెడ్డిపల్లి చెరువుకు భారీ వరద నీరు చేరడంతో చెరువు కట్టకు గండి పడింది. గండి పడిన చెరువు కట్టను బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులతో కలిసి బుధవారం నాడు పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అనుకోకుండా భారీ వరద నీరు చేరడంతో చెరువుకు గండి పడిందని గండిని పూడ్చి పంటలను కాపాడాలని రైతులు ఆమెను కోరారు. వెంటనే విజయమ్మ ఇరిగేషన్ అధికారులను, ఇతర అధికారులను ఆదేశించి వరద నీటికి ప్రత్యామ్నాయ కాలువలు ఏర్పాటు చేసి జెసిపి తో చెరువుకు పడిన గండిని పుడ్చాలని అధికారులను ఆదేశించారు. వెంటనే అధికారులు జెసిబితో వరద నీటిని ప్రత్యామ్నాయ మార్గం ద్వారా మళ్లించి జెసిబి తో గండిని పుడ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న, కూటమి నాయకులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడం అన్యాయం

## జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి

### ప్రజల నుంచి సంతకాల సేకరణ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని పులివెందులతో సహా మిగిలిన మెడికల్ కళాశాల లను ప్రైవేట్ పరం చేయడం అన్యాయమని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి లు ధ్వజమెత్తారు. బుధవారం స్థానిక ఆయా ప్రాంతాల్లో కోటి సంతకాల సేకరణను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా పాలనలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల పక్షాన నిలబడి మెడికల్ కళాశాలల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఎంతో మంది పేద, మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థుల కోసం, వీరి భవిష్యత్ కి భరోసా కల్పించే దిశగా మెడికల్ కళాశాల లను ఏర్పాటుకు చర్యలు తీసుకున్న ట్లు వివరించారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అందుకు విరుద్ధంగా కార్యచరణ రూపొందిస్తూ ఆ కళాశాల లను ప్రైవేట్ పరం చేయాల నుకోవడం సిగ్గు చేటన్నారు. అంతేకాకుండా నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసి), పులివెందుల మెడికల్ కళాశాలకు 50 సీట్లు మంజూరు చేస్తే వీటిని రద్దు కోరుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయడం ద్వారా పేదలు వైద్య విద్యకు, ఉచిత వైద్యానికి దూరం అవుతారన్నారు. వెంటనే ఆ నిర్ణయాన్ని విరమించు కోవాలని, జీఓ 590 ని వెంటనే సంహరించు కోవాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర నేత రాచినేని వేణుగోపాల్. మండల ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, సీనియర్ నాయకులు నేతలు రామచంద్రారెడ్డి, మణిగోపాల్ రెడ్డి, ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, షేక్షావలి, కటిక చంద్ర, సుధాకర్, హబిబుల్లా, బాబా ఫక్రుద్దీన్, కమతం రాజా, నాగేంద్ర, మధు, సాయి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడి చిన్నారులకు ఇంటి వద్దకే పౌష్టికాహారం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని అంగన్వాడి కేంద్రాలు మెంతు తుఫాన్ వల్ల ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అంగన్వాడి కేంద్రాల కు సెలవులు ప్రకటించడంతో అంగనవాడి సూపర్వైజర్ ఆదేశాలతో ప్రతి నెల తల్లి బిడ్డలకు రావలసిన పౌష్టిక ఆహారాన్ని ఇంటింటికి వెళ్లి అంగన్వాడి కార్యకర్త వారికి అందించారు. అలాగే తల్లి బిడ్డ యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆరోగ్య సూత్రాలను కూడా వారికి తెలియ పరిచారు.

# అఖిల భారత రెడ్డి సంఘం జిల్లా మహిళ అధ్యక్షురాలుగా కందుల వాసంతి రెడ్డి

## తనను జిల్లా అధ్యక్షులుగా నియమించిన జగన్మోహన్ రెడ్డి, శకుంతల రెడ్డి, రామ భూపాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** అఖిల భారత రెడ్డి సంఘం వైయస్సార్ కడప జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన కందుల వాసంతిరెడ్డిని నియమించి నట్లు వాసంతి రెడ్డి తెలిపారు. బుధవారం ప్రొద్దుటూరులో కందుల వాసంతిరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో తనను అఖిల భారత రెడ్డి సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలుగా నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి లు తనకు ఈ పదవి నియమించినందుకు అభినందనలు తెలుపుచున్నాను అని అన్నారు. జిల్లాలో అఖిల భారత రెడ్డి సంఘమును బలోపేతం చేస్తానని, రెడ్డి మహిళలకు, రెడ్డి జాతికి నా సాయి శక్తుల కృషి చేస్తానని,రెడ్డి అభివృద్ధి కొరకు మహిళల రక్షణ కొరకు సంక్షేమం కొరకు తన వంతు కృషి చేస్తానని, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు, రెడ్డి సంఘము లోని సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని వాసంతిరెడ్డి తెలిపారు.

# చర్మ సౌందర్యానికి రాగి

## ఇవి పోషక విలువలు కలిగిన తృణధాన్యాలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మిల్లెట్స్‌లో ఒకటైన రాగులు మన ఆరోగ్యానికి వేలు మేలు అంతా ఇంతా కాదు. ఇవి పోషక విలువలు కలిగిన తృణధాన్యాలు. రాగిని ఆహారంలో చేర్చడం ద్వారా ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. రాగులు కాల్షియం, ఐరన్, ఫైబర్, ప్రొటీన్, విటమిన్ బి వంటి పోషకాలకు గొప్ప మూలం. ఇందులో ఇతర తృణధాన్యాల కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది, ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. రాగుల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రాగులు అధిక రక్తపోటుతో బాధపడేవారికి మంచి టానిక్ లా పనిచేస్తాయి. అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా రాగి అందిస్తుంది. సహజ మార్గాల్లో చర్మ సంరక్షణను కోరుకునే ప్రతి ఒక్కరికీ రాగి ఉత్తమమైన ఆప్షన్. రాగులను చర్మానికి కూడా ఉపయోగించవచ్చు. రాగి ఫేస్ ప్యాక్ చర్మానికి అనేక విధాలుగా సహాయపడుతుంది. రాగిలో యాంటీఅక్సిడెంట్లు, ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉండటంతో చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచి సహజమ్మైన మెరుపుని అందిస్తాయి. ప్రత్యేకంగా రాగి పొడిని ఫేస్ ప్యాక్ గా ఉపయోగించడం వల్ల మొటిమలు, మచ్చలు, చర్మం ఎండిపోవడం వంటి సమస్యలు తగ్గించుకోవచ్చుంట. రాగుల్లో యాంటీమైక్రోబయల్ లక్షణాలు మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. రాగుల్లోని విటమిన్లు, ఖనిజాలు చర్మం మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. రాగుల్లోని యాంటీ అక్సిడెంట్లు చర్మంపై ముడతలను తగ్గించడంలో సహాయపడతాయి. రాగుల్లోని ఫైబర్ చర్మం తేమను నిలుపుకోవడానికి సహాయపడుతుంది. రాగి ఫేస్ ప్యాక్ తయారీ కోసం 2 " టేబుల్ స్పూన్లు రాగి పొడి, 1 టేబుల్ స్పూన్ తేనె, 1 టేబుల్ స్పూన్ పెరుగు, కొద్దిగా నిమ్మకాయ రసం కలిపి మెత్తగా పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15-20 నిమిషాల పాటు అలా వదిలేయాలి. తర్వాత గోరువెచ్చని నీటితో మృదువుగా కడిగితే చర్మం కాంతివంతంగా మారుతుంది. రాగి ఫేస్ ప్యాక్ మృతకణాలను తొలగించడంతో పాటు చర్మాన్ని మృదువుగా మార్చే సహజ ఎక్స్ ఫోలియంట్‌గా పనిచేస్తుంది. రాగిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముడతలను తగ్గించి, యవ్వనాన్ని కాపాడతాయి.అంతేకాకుండా ఇది చర్మానికి తగినంత తేమను అందించి పొడిబారకుండా ఉంచుతుంది. చర్మాన్ని సహజంగా మెరుగుపర్చుకోవాలను కునేవారు రాగిని ఫేస్ ప్యాక్గా మాత్రమే కాకుండా తమ రోజువారి ఆహారంలో భాగంగా కూడా తీసుకుంటే మరింత మెరుగైన ఫలితాలు పొందవచ్చు. రాగిని ఆహారంలో చేర్చడం ద్వారా కూడా చర్మ కాంతి పెరుగుతుంది. రాగి గంజి, రాగి దోస, రాగి చపాతీల వంటి ఆహార పదార్థాలు శరీరానికి అవసరమైన పోషకాలను అందించి చర్మాన్ని ఫ్రెష్‌గా ఉంచుతాయి. రాగి పేస్‌ప్యాక్‌ను వారానికి 2-3 సార్లు ఉపయోగించవచ్చు. అయితే మీకు రాగులు అలర్జీ ఉంటే ఈఫేస్‌ప్యాక్‌ను ఉపయోగించవద్దు. ఫేస్ ప్యాక్ ఉపయోగించే ముందు మీ చర్మానికి సరిపోతుందో లేదో తెలుసుకోవడానికి ఒక చిన్న ప్యాచ్ టెస్ట్ చేయడం మంచిది.

# మొంథా తుఫాను కారణంగ నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## సోమిరెడ్డిపల్లి దగ్గర బద్వేల్ రోడ్డు మీద బ్రిడ్జి ఏర్పాటు చేయాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్ డిమాండ్



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, సోమిరెడ్డి పల్లె దగ్గర బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం మండలంలోని పలు గ్రామాలలో పడిపోయిన పంట పొలాలను, సోమిరెడ్డిపల్లి దగ్గర వాగును సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.మండల వ్యాప్తంగా వరి మొక్కజొన్న, అరటి పంటలు వేసిన రైతాంగానికి మెంథా తుఫాను కారణంగా భారీగా నష్టం జరిగిందని వరి పంట నీట మునిగి మోసులు వచ్చిన పరిస్థితి ఏర్పడిందని లింగాలదిన్నెపల్లి దగ్గర కోతకు వచ్చిన అరటి తోట మొత్తం నేలాను కుందని, మద్దిరెడ్డిపల్లి దగ్గర మొక్కజొన్న తోటలో నాలుగు అడుగులమేర నీరు నిల్వ ఉందని మండల వ్యాప్తంగా వరి పంటలు మొత్తం నీటిలో మునిగిపోయాయని చేతికి వచ్చిన పంటలు తుఫాను కారణంగా కొట్టుకుపోవడంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని వారు ఆవేదన వెళ్ళబుచ్చారు మండల వ్యాప్తంగా నష్టపోయిన పంటలకు చెందిన వివరాలను వ్యవసాయ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం నుండి వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సోమిరెడ్డిపల్లి దగ్గర బద్వేల్ రోడ్డు పైన బ్రిడ్జి లేనందున ప్రతి చిన్నపాటి వర్షానికి వాగు ప్రవహిస్తుందని దీనివల్ల రైతులు, గ్రామ ప్రజలతో పాటు బ్రహ్మంగారి మఠం నుంచి బద్వేలు వెళ్లే విద్యార్థులు, ప్రజలు, యాత్రికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వారు ఆందోళన తెలియజేశారు. సోమిరెడ్డి పల్లె గ్రామంలోని రైతుల పొలాలు ప్రధానంగా వాగుకు అవతల ఉన్నందున వర్షం వచ్చిన ప్రతిసారి పంట పొలాలకు వెళ్లాలన్న వాటిని పర్యవేక్షించాలన్న ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగు దాటాల్సిన పరిస్థితి ఉందని వర్షం పడిన ప్రతిసారి బద్వేల్ మఠం ప్రాంతానికి రవాణా సౌకర్యం అగిపోతుందని దీనివల్ల ప్రజల అవస్థలు అన్నీ ఇన్ని కాదని వారు ఆవేదన వెళ్లబుచ్చారు. అనేక సంవత్సరాలుగా బ్రిడ్జి కోసం గ్రామ ప్రజలు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఉపయోగం లేకుండా పోయిందని ప్రస్తుత ఈ ప్రభుత్వంలోనైనా బ్రిడ్జి ఏర్పాటు చేయడం ద్వారా రైతులను, ప్రజలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, మండల కమిటీ సభ్యులు సానా గోవిందస్వామి, రెబ్బ నర్సింహులు, అజయ్ కుమార్ నాయకులు రాహుల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపడం కోసమే కోటి సంతకాల సేకరణ ఉద్యమం

## మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి,



**చాపాడు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపడం కోసమే కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, వైస్సార్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. చాపాడు మండల పరిధిలోని మొరాయిపల్లి గ్రామంలో బుధవారం రచ్చబండ, కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వములోని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత 15 ఏళ్లలో ఏ ఒక్క మెడికల్ కాలేజీ కానీ మెడికల్ హాస్టల్ కానీ కట్టలేదు కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో లక్ష కోట్ల రూపాయలతో 17 మెడికల్ కళాశాలలు కట్టి అందులో ఐదు కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్నారని. మిగిలిన 12 కళాశాలలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. పేద ప్రజల పిల్లలు డాక్టర్లు కావాలంటే ప్రైవేటు కాలేజీలలో చదవలేని పరిస్థితని. పేద ప్రజల పిల్లలు డాక్టర్లు కావాలంటే ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అవసరమనే ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుట్టారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం పేద ప్రజల పిల్లల డాక్టర్లు కాకూడదనే ఉద్దేశంతో ఈరోజు ప్రైవేటుపరం చేస్తున్నారని ఈ ప్రైవేటు పరాన్ని వైఎస్ఆర్సిపి అడ్డుకోవడం ఖాయమని అవసరమైతే నిరాహారదీక్ష చేసి ప్రైవేటు పరం కాకుండా చూస్తామన్నారు. ఈ కోటి సంతకాల కార్యక్రమం ద్వారా పేద ప్రజల ఆర్తనాదం గవర్నర్ గారికి తెలియజేస్తామని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కోటి సంతకాల కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వంలోని చంద్రబాబు నాయుడు బుద్ధి వచ్చి ప్రైవేటుపరం కాకుండా ఆపుతారని తెలియజేశారు. అలాగే రేపు నెల నాలుగో తేదీ మైదుకూరు పట్టణంలో ప్రభుత్వ మెడికల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ ఉంటుందని అందులో ప్రతి ఒక్కరూ పాల్గొని ర్యాలీని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చాపాడు ఎంపీపీ లక్షుమయ్య యాదవ్,ఉప ఎంపీపీలు బాల నరసింహ రెడ్డి,శుభకర్ణమ్మ, సోమాపురం సర్పంచ్ ఎర్రగుడి శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్ రామాంజనేయులు రెడ్డి, చాపాడు మండల కన్వీనర్ చాపాటి రాజశేఖర్ రెడ్డి,వై.యస్.ఆర్.సిపి నాయకులు గుర్రంపాటి లక్ష్మిరెడ్డి, చంద్ర మహేశ్వర రెడ్డి, పోలు వెంకటరామిరెడ్డి, మూలే రామచంద్రారెడ్డి, లోమడ జయరామిరెడ్డి, సి.వి.సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ మహేష్ యాదవ్,బద్రిపల్లె ఓబులరెడ్డి,వై.యస్.ఆర్.సిపి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గూడూరు మహమ్మద్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడులోని కామాక్షి నగర్‌లో మోకాళ్ళ లోతులో నీళ్లు



**కలసపాడు మేజర్‌న్యూస్.** మండలంలోని ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ వీధి అంతయు మోకాళ్ళ లోతు నీళ్లు రావడంతో ఎటు పోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ రామసుబ్బయ్య వచ్చి ఎంపీడీవో మహబూబ్ బీ కి నీటిని తొలగించుటకు చర్యలు చేపట్టాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సమయాలలో బయటికి రావాలన్నా కూడా చాలా ఇబ్బందికరంగా ఉందని వారి తెలిపారు. ఈ నీటిని తెలుగంగ కాలువలోనికి మళ్ళించే విధంగా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు.

## స్మార్ట్ కిచెన్ విధానం దేశానికే ఆదర్శం!

### స్మార్ట్ కిచెన్ పరిశీలించిన నీతీ ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ సిద్దార్థ్ జైన్



కడప ప్రతినిధి – మేజర్ న్యూస్: సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ నిర్వహణ అద్భుతంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం మరింత బాగుందని దేశానికే ఆదర్శవంతంగా ఉన్నాయని.. నీతీ ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ మరియు వైఎస్ఆర్ కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్దార్థ్ జైన్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా పర్యటన లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోకలిసి రాష్ట్రానికే ఆదర్శవంతంగా నిర్మించి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ను సమర్థవంతంగా నిర్వహిస్తున్న సి.కె.దిన్నె జెడ్పీ హైస్కూలులోని సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ను నీతి ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆకాంక్షిత జిల్లా, ఆకాంక్షిత బ్లాకుల అభివృద్ధిలో భాగంగా.. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో పైలెట్ ప్రాజెక్టుగా అమలులోకి తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్వహణ గురించి ప్రాబరీ అధికారికి వివరిస్తూ... దేశంలోనే తొలిసారిగా సికె దిన్నె ఎంపిపి పాఠశాల ఆవరణ లో రూ.56 లక్షల తో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ అడ్వాన్స్ డ్ స్మార్ట్ కిచెన్ ద్వారా..ప్రతిరోజు చుట్టుపక్కల గ్రామాల్లోని 33 పాఠశాలల్లోని 1758 మంది విద్యార్థులకు శుచికరమైన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందివ్వడం జరుగుతుందన్నారు. డిసెంబర్ చివరి నాటికల్లా కడప జిల్లాలోని 11 మండలాల్లో 33 స్మార్ట్ కిచెన్ల ద్వారా 1,24,689 మంది విద్యార్థులకు రుచి, శుచికరమైన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం సికే దిన్నె 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్ ల ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద 136 పాఠశాలలకు చెందిన 10,332 మంది విద్యార్థులకు 13 ప్రత్యేక వాహనాల్లో ఆహారాన్ని పంపేలా చర్యలు చేపడుతున్నామన్నారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో సోలార్ పవర్ తో పనిచేసే ఈ స్మార్ట్ కిచెన్ లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నామన్నారు. మెరుగైన నాణ్యత కోసం ఇక్కడ ప్రత్యేక ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంటు నీటినే వంటకు ఉపయోగించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా స్మార్ట్ కిచెన్ ను సందర్శించిన నీతి ఆయోగ్ జాయింట్ సెక్రెటరీ వంటకు సంబంధించిన అన్ని ప్రక్రియలను,సరుకుల నాణ్యత, భోజనం తయారీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్‌ఓ ప్లాంటు, ఆహార పంపిణీ వాహనాలను కూడా ప్రాబరీ అధికారి సిద్ధార్థ జైన్ క్షుణ్ణంగా పరిశీలించారు. సీకే దిన్నె స్కూలు స్మార్ట్ కిచెన్ పనితీరు అద్భుతంగా ఉందని, రాష్ట్రానికే కాదు.. దేశానికే ఆదర్శంగా స్మార్ట్ కిచెన్ విధానం ను రూపొందించారని. జిల్లా కలెక్టర్ ను ప్రాబరీ అధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎడిపి నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, విద్యాశాఖ ఆర్జెడి శామ్యూల్, డీఈవో శంశుద్దిన్, హౌసింగ్ పీడి రాజరత్నం,సమగ్ర శిక్ష ఏపీసి ఇంజినీరింగ్ అధికారులు, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంతకం కాదు.. కోటి గుండెల నిరసన అంటూ గర్జిస్తున్న వేముల మండలం

### వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో పెద్దజుటూరు, పెండ్లూరు , పేర్నపాడు లో రచ్చబండ కార్యక్రమాలు

### లిమెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వేముల మండలంలో వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం.






**వేముల మేజర్‌న్యూస్:** ఇది సంతకం కాదు.... కోటి గుండెల నిరసన అంటూ గర్జిస్తున్న వేముల మండలం అనేలా వేముల మండలంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వేముల మండలంలో వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం ఉంది అని వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, మాజీ పీసీబీ సభ్యులు మరక శివకృష్ణ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం ను బుధవారం సాయంకాలం వేముల మండలంలోని స్థానిక పెద్దజుటూరు, పెండ్లూరు, పేర్నపాడు, గ్రామపంచాయతీ పరిధిలో వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,వేముల మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమంను చేపట్టారు.రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాలలో భాగంగా పెద్ద జూటూరు పెండ్లూరు,పేర్నపాడు గ్రామం లో ఇంటింటికి తిరుగుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ సంతకాలను సేకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో భాగంగా పెద్దజుటూరు పెండ్లూరు,పేర్నపాడు గ్రామలలో కోటి సంతకాల కార్యక్రమం ను చేపట్టాం అని అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. బడుగు, బలహీనవర్గాల ప్రజల ఉన్నతి కోసం మన వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలా కొత్తగా 17 మెడికల్ కాలేజీలను నిర్మాణానికి పూనుకుందన్నారు. వీటిలో 7 పూర్తి అయ్యాయని, రాష్ట్రంలో అభివృద్ధే జరగలేదంటూ కూటమి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ కింద అందించే సేవలు బంద్ అయ్యాయని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ జరగకుండా ఆపేందుకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తమ అధినేత వైఎస్ జగన్మోహన రెడ్డి చేపట్టారన్నారు.అందులో భాగం గా సంతకాల సేకరణ చేపట్టాం అని వారు అన్నారు,ముందుగా ఆయా గ్రామాలలో రచ్చబండ కార్యక్రమం ను చేపట్టారు.అంతకు ముందు వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి,వేముల జడ్పీటీసీ కోకటం వెంకటబయపు రెడ్డి,మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,మాజీ పీసీబీ సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డిలను ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,చప్పిడి భాస్కర్ రెడ్డి,వెంకట రమిరెడ్డి మరియు ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ చందా మల్ రెడ్డి, ఎంపీటీసీ వనిపెంట రామచంద్ర రెడ్డి,సర్పంచ్ లు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి, రామలక్షుమ్మ,మాజీ సొసైటీ అధ్యక్షుడు పేరం గంగిరెడ్డి,శివ శంకర్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర రెడ్డి,కల్లూరు ప్రభాకర్ రెడ్డి, హరనాథ రెడ్డి,రవీంద్ర రెడ్డి,వర్ర రవీంద్ర రెడ్డి,నిరంజన్ రెడ్డి,యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యులు చల్లా సునీల్ కుమార్,బీసీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్,సహదేవ రెడ్డి,జయసింహ రెడ్డి,మాజీ సర్పంచ్ రవి శంకర్ రెడ్డి,నాగేంద్ర రెడ్డి,మోహన్ రెడ్డి,మునీశ్వర్ రెడ్డి,కోటేశ్వర రెడ్డి,గోపాల్ రెడ్డి,మధు,వేమ నారాయణ రెడ్డి, నారాయణ స్వామి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అమర వీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం - త్రీ టౌన్ సి.ఐ వేణుగోపాల్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ప్రొద్దుటూరు త్రీ టౌన్ సి.ఐ వేణుగోపాల్ పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు బుధవారం ప్రొద్దుటూరు వై.ఎస్.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రీ టౌన్ సి.ఐ వేణుగోపాల్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, శాఖ పనితీరు, వివిధ అంశాలపై ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. 1959 , అక్టోబర్ 21 న లడఖ్ లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులను అక్రమంగా భారత దేశ భూభాగంలోకి వచ్చిన చైనా దేశపు దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమర వీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం గా జరుపుకుంటున్నామని వివరించారు. ప్రజలు సాధారణంగా ఆర్మీ, పారా మిలిటరీ లలో అంతిమ త్యాగం ఉంటుందని అనుకుంటారని, కానీ వాస్తవంగా పోలీసులే ఎక్కువ సంఖ్యలో అమరులవుతారని పేర్కొన్నారు. దేశ రక్షణలో పోలీసుల పాత్ర వివరించారు. ట్రాఫిక్, సమీప పోలీస్ స్టేషన్ లో పోలీసు వ్యవస్థ వరకే అనుకుంటారని, కానీ దేశ భద్రతకు సంబంధించి లీడ్ రోల్ పోషించేది కూడా పోలీసే అని గుర్తుంచుకోవాలన్నారు. కౌంటర్ ఇంటెలిజెన్స్ క్యాంపైన్ పూర్తిస్థాయిలో ఒక్కో సమస్యను అంతమొందించేలా కృషి చేసి లక్ష్య సాధన చేసి రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ దేశంలోనే ప్రత్యేకతను చాటుకుందన్నారు. ప్రతి రోజు పోలీసులు తమ విధుల్లో పడే కష్టాన్ని గుర్తిస్తూ వారోత్సవాలలో భాగంగా స్మరించుకుంటున్నామన్నారు. పండుగల సమయాల్లో అందరు ఇళ్లలో ఉంటె పోలీసులు రోడ్లపై బందోబస్తు విధుల్లో ఉంటారని, నిరంతరం ప్రజల పరిరక్షణకు అంకితమవుతారన్నారు. ప్రజలు కూడా లోతుగా అలోచించి పోలీస్ శాఖకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. జయరామిరెడ్డి, అధ్యాపకులు, త్రీ టౌన్ ఎస్.ఐ వెంకట్ రెడ్డి, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆదినిమ్మాయపల్లి ఆనకట్ట పరిశీలినా - నీటి ప్రవాహం పెరగొచ్చు

### అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు - ఆర్డీవో జాన్ ఇర్విన్..

**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మెంథా తుఫాన్ ప్రభావంతో జిల్లాలో వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో వల్లూరు మండల పరిధిలోని ఆదినిమ్మాయపల్లి ఆనకట్టను కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు, ఆనకట్ట ప్రస్తుత నీటిమట్టం, గేట్ల స్థితి, నిర్వహణ చర్యలపై విధి నిర్వహణలో ఉన్న అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు, మైలవరం డ్యాం నుండి పెన్నా నదికి నీటిని విడుదల చేయడంతో ఆదినిమ్మాయపల్లి ఆనకట్టకు ప్రవాహం పెరగవచ్చని ఆర్డీవో తెలిపారు, ఈ పరిస్థితుల్లో అధికారులు ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ఆనకట్ట పరిధిలోకి అనవసరంగా ఎవ్వరూ వెళ్లరాదని, యాత్రికులు, చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలని ఆర్డీవో హెచ్చరించారు, అవసరమైతే తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు, ఈ సందర్శనలో తహసీల్దార్ శ్రీవాణి, పోలీసులు, పంచాయతీ కార్యదర్శి స్వప్న, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

